# చట్టం


సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

మంగళవారం
హైదరాబాద్
25.02.2025

సంపుటి : 15 సంచిక: 168
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV


## మీరే తేల్చుకోండి!



చట్టం, హైదరాబాద్: నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల కింద రెండు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని నీటి అవసరాలపై ఓ నిర్ణయానికి రావాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ సూచించారు. రెండు రాష్ట్రాల సంబంధిత చీఫ్ ఇంజనీర్లు మంగళవారం సమావేశమై ఓ అభిప్రాయానికి రావాలని పేర్కొన్నారు. ఆ తర్వాత బుధవారం కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశమై నీటి విడుదల విషయమై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కృష్ణా బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడినా ప్రభుత్వానికి నష్టం లేదు!

## గెలుపు ఓటములు సర్కార్‌ను ప్రభావితం చేయలేవు

- నరేందర్ రెడ్డి గెలిచినా.. గెల్వకపోయినా ప్రభుత్వానికి వచ్చిన ప్రమాదమేమీ లేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ఏడాదిలో తాము 55 వేల 163 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది నిజమైతేనే కాంగ్రెస్‌కు ఓటెయ్యాలి
- ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేసీఆర్, కేటీఆర్ ఎవరికి ఓటేస్తరు?
- ఫామ్ హౌజ్‌లో పడుకుని కేసీఆర్ కుట్ర చేస్తుండు
- బండి సంజయ్‌కి అంతుపొంతు లేదు.. ఆకాశమంతా ఎగిరి దుంకున్నాడు
- పెద్ద బీసీ మోదీ, చిన్నబీసీ సంజయ్ కలిసి కనీసం బీసీల లెక్కలు కూడా తేల్చలేదు
- బీజేపీకి ఎనిమిది ఎంపీలను ఇచ్చినా తెలంగాణకు చిల్లిగవ్వ తీసుకురాలేదు
- నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్ ఎమ్మెల్సీ ప్రచారంలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్



**చట్టం, హైదరాబాద్:**

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు కుదిరాయని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలకపాత్ర అని సీఎం అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్‌లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం పోరాడిన పట్టభద్రుల కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంతో పేగుబంధం తెంచుకుని పార్టీ పేరు కూడా మార్చుకున్నారని, చేసింది చాలు.. ఇక ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకోవాలని ప్రజలు ఆయనకు చెప్పారన్నారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌లో మార్పు రాలేదని విమర్శించారు. ఫామ్ హౌస్‌లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని, పదేళ్లపాటు ఏమీ చేయని బీఆర్ఎస్ నేతలు.. ఇవాళ మమ్మల్ని తప్పుపడుతున్నారని మండిపడ్డారు. ఏడాదిలోనే మేం ఏమీ చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారని, పదేళ్లపాటు నోటిఫికేషన్లు ఇవ్వలేదన్నారు. ఇచ్చిన వాటి మీద వాళ్లే కేసులు వేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చిందని, 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు టీచర్లకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదని, తమ ప్రభుత్వం రాగానే వాటిని పూర్తిచేశామన్నారు.

**వడ్డీ చెల్లిస్తున్నాం..**

చదువుతున్న యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 'టాటా సంస్థతో కలిసి 65 ఐటీఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా మార్చాం. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. క్రీడల్లో యువత రాణించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇచ్చి రూ.2కోట్ల ప్రోత్సాహక నగదు అందజేశాం. క్రికెటర్ సిరాజ్‌కు ఎన్నో మినహాయింపులతో గ్రూప్1 ఉద్యోగం ఇచ్చాం. పారా అథ్లెట్, వరంగల్ బిడ్డ జివాంజీ దీప్తికి ఇంటి స్థలం, రూ.25లక్షలు ఇచ్చాం. 26.50లక్షల మంది రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ వచ్చి ఉంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.7లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారు. ఆ అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. కేసీఆర్ పాలనలో ఏనాడూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు రాలేదు. ఉద్యోగులు రిటైర్ అయితే వాళ్లకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కేసీఆర్ రూ.8వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. దేశంలో ఎవరూ చేయని సాహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. రాహుల్‌గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తిచేశాం. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థంగా నిర్వహించాం.

**మన దేశానికి రప్పించండి..**

తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే కేంద్రం నుంచి వారు సాధించిందేటని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అనంతరం మంచిర్యాలలో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం మాట్లాడారు. '11 ఏళ్ల మోదీ పాలనలో రాష్ట్రానికి ఏం చేశారు? ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు?2014, 2019 ఎన్నికల ప్రచారంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని చెప్పారు. ఆ లెక్కన 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. తెలంగాణలో రెండు ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. ఒకటి కిషన్‌రెడ్డికి.. మరొకటి బండి సంజయ్‌కు. వీరికి కాకుండా ఇంకెవరికైనా ఇచ్చారా? ఇన్ని వేలమందికి ఉద్యోగాలు ఇవ్వని బీజేపీకి ఓటు అడిగే హక్కు ఎక్కడిది? మా ప్రభుత్వం వచ్చాక మొత్తం 55,163 మందికి ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామకపత్రాలు అందజేశాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు టెట్ నిర్వహించాం. 11 వేల మంది టీచర్ల నియామకం చేపట్టాం. పోలీసుశాఖలో 15 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. 6వేలకు పైగా పారామెడికల్ సిబ్బందిని నియమించాం. నేను చెప్పింది అబద్ధమైతే మాకు ఓటు వేయొద్దు. గొర్రెల స్కామ్, ఫార్ములా ఈరేసు కేసులు పెడితే.. పేపర్లన్నింటినీ ఈడీ తీసుకెళ్లింది. ఫోన్ ట్యాపింగ్ కేసుతో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. ఆ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును కేంద్రమంత్రి బండి సంజయ్ ఎందుకు భారత్‌కు రప్పించడం లేదు?వాళ్లని మన దేశానికి రప్పించండి.. ట్యాపింగ్ కేసులో ఏం చేయాలో మేం అది చేస్తామంటూ' సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.



## 8 మంది ప్రాణాల కంటే సీఎంకు ఎన్నికలే ఎక్కువా?


- ప్రమాదం జరిగి మూడు రోజులవుతున్నా రేవంత్ అక్కడికి వెళ్లలేదు: హరీష్‌రావు
- హెలికాప్టర్‌లో సీఎం ప్రచారానికి వెళ్తే.. లేదని ఇరిగేషన్ మంత్రి ఇంట్లో ఉన్నారు
- ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై ప్రభుత్వమే రాజకీయం చేస్తోంది
- కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కూలితే హడావుడిగా ఎన్డీఎస్ఏ బృందాన్ని పంపిన కేంద్రం.. దీనిపై మౌనమేందుకు?

**చట్టం, హైదరాబాద్:**

ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రమాదంపై ప్రభుత్వమే రాజకీయం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 8 మంది ప్రాణాల కంటే ఎన్నికలే ఈ సీఎంకు ఎక్కువయ్యాయని అన్నారు. ప్రమాదం జరిగి మూడు రోజులవుతున్న రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లలేదని.. హెలికాప్టర్‌లో సీఎం ఎన్నికల ప్రచారానికి వెళ్తే హెలికాప్టర్ లేదని ఇరిగేషన్ మంత్రి ఇంట్లో ఉన్నారని ఎద్దేవా చేశారు. రెస్క్యూ ఆపరేషన్ కంటే ఈ సీఎంకు ఎమ్మెల్సీ ఎన్నికలు ఎక్కువయ్యాయన్నారు. సోమవారం ఓ మీడియా చానల్‌తో మాట్లాడిన హరీశ్ రావు.. ఈ ఘటన చాలా దురదృష్టకరం అని ఎస్ఎల్ బీసీ సొరంగం వద్ద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం అయిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు ఖండించారు. సరైన జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం, కాంగ్రెస్ తొందరపాటు వల్లే ఈ ప్రమాదం సంభవించిందన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో మూడు ప్రాజెక్టుల్లో ప్రమాదాలు జరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కంటే రూ.600 కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఎస్ఎల్ బీసీ కోసం ఖర్చు చేసిందన్నారు. మేడిగడ్డలో ఒక పిల్లర్ కుంగుబాటుకు గురైతే ఇదేదో భారీ అవినీతి అని విమర్శించారు. ఇప్పుడు ఎస్ఎల్ బీసీ టన్నెల్ కూలిపోతే ఇది మానవ తప్పిదం కాదు ప్రకృతి వైపరిత్యం అని మాట్లాడుతున్నారు. మీకైతే ఓ నీతి మాకైతే మరో నీతా అని కాంగ్రెస్ ను ప్రశ్నించారు. కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కూలితే హడావుడిగా ఎన్డీఎస్ఏ బృందాన్ని పంపిన కేంద్ర ప్రభుత్వం ఎస్ఎల్ బీసీపై ఎంక్వైరీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

## ఆపరేషన్ ఎస్ఎల్బీసీ

- రంగంలోకి ర్యాట్ హోల్ మైనర్స్
- టన్నెల్‌లో చిక్కుపోయిన 8 మందిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్ ప్రయత్నాలు
- ఢిల్లీ నుంచి ప్రమాద స్థలానికి చేరుకున్న ర్యాట్ హోల్ మైనర్స్
- గనుల్లో లోపలకు వెళ్లి బొగ్గును తవ్వి తీయడంలో వీరు దిట్ట
- ప్రస్తుతం టన్నెల్‌లో చిక్కుకున్న సిబ్బంది దగ్గరకు వెళ్లడానికి సాయం




**చట్టం, హైదరాబాద్:**

తెలంగాణలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్‌లో సంభవించిన ఘోర ప్రమాదం కారణంగా సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ రక్షణ చర్యల్లో వందలాది మంది పాల్గొంటున్నారు. భారత సైన్యం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు కూడా చేయబడింది. ఇక తాజాగా సొరంగంలో చిక్కుకున్న కార్మికులను బయటికి తీసేందుకు అధికారులు ర్యాట్ హోల్ మైనర్స్‌ను రంగంలోకి దింపారు. ప్రత్యేకంగా ఆరుగురు ర్యాట్ హోల్ మైనర్లు ఢిల్లీ నుండి హైదరాబాద్ చేరుకొగా ఆ తర్వాత ప్రమాద స్థలానికి చేరుకోనున్నారు. ర్యాట్ హోల్ మైనర్ల బృందం ఎన్టీవీతో మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లి చూసిన తర్వాతే మేము ఏం చేయగలం అనేది చెప్పగలమని అన్నారు. అక్కడ అనుకూల పరిస్థితులు ఉన్నాయా..? లేక ప్రతికూల పరిస్థితులు ఉంటే రెస్క్యూ టీమ్స్ తో కలిసి ఎలా కోఆర్డినేట్ చేసుకోవాలి అనేది చెప్తామని చెప్పుకొచ్చారు. బురద, నీరు ఎక్కువగా ఉందని అధికారులు చెప్తున్నారని, ఘటన దెగ్గరికి వెళ్ళి చూసి అక్కడి పరిస్థితిని అంచనా వేస్తామని అన్నారు.

**ఒక్కరోజులోనే..**

ర్యాట్ హోల్ మైనింగ్ అనేది బొగ్గు నిక్షేపాలున్న ప్రాంతాల్లో ఎలుక బొరియలా చిన్న సొరంగాలను తవ్వి భూగర్భం నుండి బొగ్గును వెలికి తీయడాన్ని సూచించే ఒక విధానం. ఇది అత్యంత ప్రమాదకరమైన పద్ధతిగా భావించినప్పటికీ, ప్రత్యేక రక్షణ చర్యల్లో ర్యాట్ మైనర్స్ కీలక పాత్ర పోషిస్తారు. 2023లో ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా సొరంగంలో 41 మంది కార్మికులు చిక్కుకున్నారు. ప్రభుత్వ, ప్రత్యేక దళాలు 17 రోజులపాటు ప్రయత్నించినా వారిని రక్షించలేకపోయాయి. కానీ, ర్యాట్ హోల్ మైనర్స్ ఒక్కరోజులోనే వారిని సురక్షితంగా బయటికి తీసుకురాగలిగారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం టన్నెల్ ప్రమాదం నుంచి కార్మికులను కాపాడేందుకు ర్యాట్ హోల్ మైనర్స్‌ను రంగంలోకి దింపడం ఒక కీలకమైన నిర్ణయంగా భావిస్తున్నారు. అధికారులు, రక్షణ బృందాలు సమన్వయంతో సహాయక చర్యలను మరింత వేగంగా చేపడుతున్నారు. ఈ రక్షణ చర్యలు ఎంత త్వరగా విజయవంతమవుతాయో వేచిచూడాల్సి ఉంది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలా?

### బకాయిలు క్లియర్ చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా అడుగు ముందుకు పడలేదు

- కాలేజీ యాజమాన్యాలను మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నరు
- డీఏలు, జీపీఎఫ్, పెండింగ్ బకాయిలు చెల్లించకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను రోడ్డున పడేస్తారా?
- ఉద్యోగులకు రోటీన్‌గా చెల్లించాల్సిన బిల్లుల్లోనూ సీలింగ్ పెట్టడం సిగ్గు చేటు
- నిరుద్యోగ భృతి ఆశ చూపి 14 నెలలుగా ఒక్కొక్కరికి రూ.56 వేలు బకాయిపడ్డది
- ఇవన్నీ విడుదల చేసిన తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు లేఖ



**చట్టం, హైదరాబాద్:**

ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉద్యోగుల రిటైర్డ్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సోమవారం ఘాటు లేఖ రాశారు. 'ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల బీజేపీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నాం. 14 నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహం. ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారు. ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురి చేయడం దురదృష్టకరం. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రొటీన్‌గా జరిగే వ్యవహారం. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అని ప్రశ్నించారు.

**ఓట్లు అప్పుడే అడగండి..**

'ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని...లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చేస్తుండటం వల్ల సామాన్య, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా.. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరపకుండా కాలేజీ యాజమాన్యాలను పాలక పార్టీ నాయకులు చుట్టూ తిప్పుకుంటున్నారు.

## రాహుల్ గాంధీ చెప్పినందుకే కులగణన

- అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్‌లోకి భజన సంఘాలు
- ఆయన చెప్పకుంటే వీళ్లు ఈ సర్వేనే చేసే వారు కాదు
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకుండా జగ్గారెడ్డి అడ్డుపడ్డారు
- ఎమ్మెల్యేగా ఓడినా జీవన్ రెడ్డికి మళ్లీ ఎంపీ టికెట్ ఎందుకిచ్చారు
- కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

**చట్టం, హైదరాబాద్:**

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పినందుకే తెలంగాణలో కుల గణన సర్వే ఈ రేవంత్ ప్రభుత్వం నిర్వహించిందని అంజన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. లేకుంటే వీళ్లు ఈ సర్వేనే చేసే వారు కాదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీకి బిహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ చెప్పిందకే తనకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కిందని ఆయన పేర్కొన్నారు. తనకు ఈ పదవి దక్కకుండా చేసేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అడ్డు తగిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కేంద్ర మంత్రి కాకుండా వీళ్లే అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ఇక ఎన్నికల్లో ఓడిపోయే సమయంలో తనకు ఎంపీ టికెట్ ఇచ్చారని.. గెలిచే టైంలో మాత్రం తనకు ఎంపీ టికెట్ ఇవ్వలేదని మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఓడిపోయి ఎంపీగా పోటీ చేస్తారని.. మరి జీవన్ రెడ్డి ఓడిపోయాడని.. ఆయనకు ఎంపీగా టికెట్ మళ్లీ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## శివరాత్రి జాగరణ, ఉపవాసం ఎంత మహిమాన్వితము



శివరాత్రి భారతీయులకు ఎంతో ప్రత్యేకమైన దినం. ఈరోజు ప్రతి శివాలయంలో శివోహం అనే మాటలతో భక్తి పారవశ్యంలో మునిగిపోతారు జనులందరూ. ప్రతి చోటా శివాభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం, పురాణాల పారాయణ, పురాణ శ్రవణం.. మొదలైనవి అన్నీ చాలా వైభవంగా జరుగుతాయి. నిరాడంబరుడు అయిన శివుడు శివరాత్రి ఎంతో గొప్పగా పూజలు అందుకుంటాడు. ఇకపోతే శివరాత్రి రోజు ఉపవాసం, జాగరణకు చాలా ప్రాముఖ్యత ఉంది. శివరాత్రి రోజు చేసే ఉపవాసం, జాగరణలు ఎంత శక్తివంతమైనవో తెలిపే ఒక పురాణ కథ ఉంది. దాని గురించి తెలుసుకుంటే.. గుణనిధి అనే ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. ఇతను పుట్టడానికి బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినా ఇతనికి ఏ ఆచారాలు పాటించక చాలా నిర్లక్ష్యంగా ఉండేవాడు. అతనికి లేని చెడ్డ అలవాటు అంటూ లేదు.. ఏ రకంగా చూసినా అతను బ్రాహ్మణ కులాన్ని భ్రష్టు పట్టించాడు అనే వారు. ఇంత చెడ్డ అలవాట్లు కలిగిన గుణనిధి ఒక శివరాత్రి రోజు తన ప్రమేయం లేకుండానే తనకు ఎక్కడా ఆహారం దొరకక ఆ రోజంతా ఏమీ తినకుండా ఉన్నాడు. అతను అలా తినకపోయేసరికి అదే శివరాత్రి ఉపవాసం అయ్యింది.ఆహారం ఎక్కడా దొరకకపోవడంతో అతనికి ఒక ఆలోచన వచ్చింది. ఈ రోజు శివరాత్రి కదా.. కనీసం గుడిలో ప్రసాదం దొరుకుతుందేమో అని శివాలయానికి వెళతారు. చీకటిలో ఏదైనా తినడానికి వెతుకుదామని అతను దీపం వెలిగిస్తాడు. అదే శివాలయంలో కొందరు భక్తులు జాగారం చేస్తుండటం అతను గమనించి భయపడతాడు. అక్కడే బిక్కుబిక్కుమని దాక్కుని నిద్రలేకుండా గడుపుతాడు. అక్కడి నుండి పారిపోవాలని ప్రయత్నించి ఊహించని విధంగా ఆ శివాలయంలోనే ప్రాణాలు పోగొట్టుకుంటాడు. అతని ప్రమేయం లేకుండానే ఉపవాసం, జాగరణ ఉండటమే కాకుండా.. శివాలయంలోనే ప్రాణాలు పోగొట్టుకోవడంతో అతని పాపాలన్నీ నశించి శివసాయుజ్యం పొందుతాడు. అంతేనా.. ఆ నాడు శివాలయంలో మరణించిన గుణనిధి మరుసటి జన్మలో నిధులకు అధిపతి అయిన కుబేరునిగా జన్మిస్తాడు. తెలియక శివరాత్రి జాగరణ, ఉపవాసం చేసినందుకే శివుడు ఇంత కరుణ చూపిస్తే.. భక్తి శ్రద్దలతో శివరాత్రి జాగరణ చేస్తే ఆ పరమేశ్వరుడు ఇంకెంత కరుణ చూపిస్తాడో ఎవ్వరూ ఊహించలేరు. అందుకే శివరాత్రి ఉపవాసం, జాగరణ అనేవి జన్మ పాపాలను, చెడు కర్మల పాపాలను కరిగించేవి.. వాటిని అందరూ విదిగా పాటిస్తే ఎంతో మంచిది.

కామిడి సతీశ్ రెడ్డి భూపాల్ పల్లి.. 9848445134

## అప్పులు తీర్చలేక ఉరిబెట్టుకుని రాజు మృతి

**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం చెందిన అరికాంతపు రాజు తన వ్యవసాయ భూమి మూడెకరాల్లో పంట సరిగ్గా రాకపోవడం వలన అప్పు తీర్చలేక మనస్థాపంతో వేప చెట్టుకు లొంగి ఉరిబెట్టుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆదివారం రోజున రాత్రి సుమారు, 10:30 కు మృతి చెందినట్లు మృతుని భార్య కవిత, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు, చేస్తున్నట్లు ఎస్సై అశోక్ కుమార్ తెలిపారు

## అధికారుల ఇష్ట రాజ్యం

- **మధ్యాహ్నానికే మూతపడుతున్న పశువుల ఆసుపత్రిలు..**
- **ఎల్లకొండ గ్రామంలో 2:45 నిమిషాలకే మూతపడిన పశువుల ఆసుపత్రి..**




**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** పశువుల ఆసుపత్రిలో సిబ్బంది సాయంత్రం వరకు ఉండవలసింది పోయి మధ్యాహ్నానికే మూతపడుతున్నటువంటి సంఘటనలు వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలో నెలకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... పశువుల ఆసుపత్రి సిబ్బంది ఉదయం 9 గంటలకు వచ్చి మధ్యాహ్నానికే వెళ్లిపోవడం జరుగుతుందని ఆరోపించారు. సోమవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో పశువుల ఆసుపత్రిని రెండు గంటల 45 నిమిషాల లోపే మూసి వేయడం జరిగిందని పేర్కొన్నారు. వేసవికాలంలో పశువులకు ఏదైనా సమస్య వస్తే అందుబాటులో ఉండవలసిన వైద్య సిబ్బంది ఇలా మధ్యంతరంగా వెళ్లిపోవడం ద్వారా పశువులకు ఎక్కువగా అపాయం జరిగే అవకాశం ఉందని ఆరోపించారు. పశువులు ఎప్పుడు ఏ సమయంలో ఇలాంటి సంఘటనలు జరుగుతాయో ఊహించలేనిది కాబట్టి పశువుల ఆసుపత్రి వైద్యులు అందుబాటులో ఉండకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువుల ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సాయంత్రం వరకు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వెళ్లిపోవడం ద్వారా పశువులకు ఎక్కువగా అపాయం జరిగే అవకాశం ఉందని ఆరోపించారు. పశువులు ఎప్పుడు ఏ సమయంలో ఇలాంటి సంఘటనలు జరుగుతాయో ఊహించలేనిది కాబట్టి పశువుల ఆసుపత్రి వైద్యులు అందుబాటులో ఉండకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువుల ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సాయంత్రం వరకు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ముమ్మరంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**చట్టం, ముధోల్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కొరకు ముధోల్ మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్, జి విట్టల్ రెడ్డి ఆదేశాల మేరకు ముధోల్ కాంగ్రెస్ శ్రేణులు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కొరకు మండల కేంద్రమైన ముధోల్ తో పాటు పలు గ్రామాల్లో ఓటర్లను మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. పట్టబద్రులు తమ మొదటి ప్రాధాన్యత టీసీఓటు వూట్కూరి నరేందర్ రెడ్డి కి వేసి పట్టభద్రుల పక్షాన బాసటగా నిలవాలని కోరారు. పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో నరేందర్ రెడ్డి సమర్థులని, ప్రభుత్వానికి పట్టభద్రులకు నరేందర్ రెడ్డి వారధిగా ఉంటు పట్టభద్రుల సమస్యలు తీర్చగలరని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, మాజీ ఎంపీపీ ఎజాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ పటేల్ కిషన్ పతంగె, భైంసా ఏఎంసి డైరెక్టర్ రామ్ నాథ్, మాజీ ఎంపీటీసీ లు, మాఖ్దూమ్, పోతన్న యాదవ్, విట్టల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరీఫ్ ఖాన్, ధూమ్ నాయక్, సాయినాథ్, అజీజ్ దిగంబర్, ఓయూ విద్యార్థి నాయకులు యోగేష్, షకీల్, మనోరంజన్, అశోక్, కేర్బ, ఇమ్రాన్, ముత్తన్న, దిగంబర్, కన్నోల్ల రవికుమార్, సాయి, కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం



**చట్టం, భైంసా :** కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డా.అల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండని సోమవారంభైంసా మండలం, తిమ్మాపూర్ పెండపెల్లి, వాలేగాం, కామోల్, ఇలేగాం, చుచుంద్ పంగారి వివిధ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ఈ నెల 27 న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలొ భాగంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల ను కలసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. అల్ ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధన్యత ఓటు వేసి గెలిపించాలని భైంసా మండల మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 14 నెలలో 54 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టిదని గత పాలకులు నిరుద్యోగులకు చేసింది ఏమి లేదని కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి నిరుద్యోగుల గళాన్ని శాసన మండలిలొ గట్టిగా వినిపిస్తారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలొ భైంసా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన సామాజిక కార్యకర్తలు

**చట్టం నేరడిగొండ :** నేరడిగొండ మండలం ఎస్సై శ్రీకాంత్ ను సామాజిక కార్యకర్తలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు కార్యకర్తలు సాబ్లే సంతోష్ సింగ్, జాదవ్ రవి, కనక గణేశ్, రాథోడ్ సందీప్, ఊయిక భుజంగ్ రావ్, మల్కు తదితరులున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తుంది ..

- **రైతు రుణమాఫీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది**
- **బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత..**

**చట్టం, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ఫోబియా అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు.రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. వరద బాధితులకు సీఎం రేవంత్ రెడ్డి ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు.మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్ వెళ్లారని ధ్వజమెత్తారు.సోమవారం మహబూబాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడారు. కొంతమంది రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పదిశాతం సర్కార్ అని పిలుస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు....పలాన చోట పర్సెంటేజీ ఇస్తే పని చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన జరగడం లేదని మండిపడ్డారు. మహిళలకు రూ,.. 2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. పీఆర్ స్టంట్ల మీద ఉన్న సోయి ప్రజలకు పనిచేయడంలో లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దని చెప్పారు.బస్సుల సంఖ్య పెంచాలి... అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ మొదలుపెట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు.



కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.కేవలం రాజకీయం తప్పా పరిపాలనపై రేవంత్ సర్కారుకు దృష్టిలేదని చెప్పారు. మిర్చి రైతులు కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు...

### ఆ పనులను నిలిపివేసింది ..

పలాన చోట పర్సెంటేజీ ఇస్తే పని చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన జరగడం లేదని మండిపడ్డారు. మహిళలకు రూ,.. 2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. పీఆర్ స్టంట్ల మీద ఉన్న సోయి ప్రజలకు పనిచేయడంలో లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దని చెప్పారు.బస్సుల సంఖ్య పెంచాలి... అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ మొదలుపెట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.కేవలం రాజకీయం తప్పా పరిపాలనపై రేవంత్ సర్కారుకు దృష్టిలేదని చెప్పారు. మిర్చి రైతులు కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు.

### రేవంత్‌కు ఆ మాత్రం సోయి లేదు..

ఏపీలో ఇదే పరిస్థితి ఏర్పడితే మద్దతు ధర కోసం సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తుచేశారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ మాత్రం సోయి ఎందుకు లేదని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ సొరంగం కూలిపోతే దాన్ని సందర్శించే సోయి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని ఆగ్రహించారు. ప్రజలకు ఏం చేశారని ప్రచారం చేయడానికి వెళ్లారని నిలదీశారు. రైతు రుణమాఫీ ఎవరికీ పూర్తిగా కాలేదని చెప్పారు. రైతు భరోసా గ్రామాల్లో చాలా మందికి రాలేదని చెప్పుకొచ్చారు. రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వాపోయారు. క్వింటా మిర్చికి రూ .25 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చినప్పుడు చేస్తామన్న సాయాన్ని కూడా రేవంత్ ప్రభుత్వం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరద బాధితులకు సీఎం రేవంత్ రెడ్డి ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. వరదలొచ్చినా, కన్నీళ్లిచ్చినా, కష్టాలొచ్చినా అండగా ఉండేది గులాబీ జెండానే అని ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో మంజూరైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని కవిత డిమాండ్ చేశారు...

### రుణమాఫీ పేరిట కాంగ్రెస్ మోసం

రైతు రుణమాఫీ ఎవరికీ పూర్తిగా అందలేదని, రైతు భరోసా చాలా మందికి రాలేదని అన్నారు. ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాలు మిర్చికి రూ 25 వేల మద్ధతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చినప్పుడు చేస్తామన్న సాయాన్ని ప్రభుత్వం ఇంకా చేయలేదని అన్నారు. వరద బాధితులకు ఇళ్లు ఇస్తామని చెప్పిఇవ్వని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి మోసం చేశారని అన్నారు. వరదలొచ్చినా, కన్నీళ్లిచ్చినా, కష్టాలొచ్చినా ప్రజలకు అండగా ఉండేది ఒక్క బీఆర్ ఎస్ పార్టీ, ప్రభుత్వమేనని అన్నారు. కేసీఆర్ హయాంలోనే మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి చెందిందని అన్నారు.

### బీసీలకే మద్దతివ్వండి..

బీఆర్ ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టలేదని, ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న వారిలో కొంతమంది మంచి బీసీ బిడ్డలున్నారని వారికి ఓట్లేయాలంటూ పార్టీ అభిమానులు, కార్యకర్తలకు ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. బీసీ నాయకులకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ చైర్మన్ ఆంగోతి బిందు, మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్, గుడిపూడి మంజుల, మార్నేని వెంకన్న, కిరణ్, రవిచంద్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా ఉర్సు ఉత్సవాలు



**చట్టం బీబీపేట్ :** బీబీపేట్ మండల కేంద్ర సమీపంలో గల పెద్ద చెరువు కట్టపై ఉన్న సయ్యద్ సహేబ్ ల దర్గా వద్ద సోమవారం సాయంత్రం అత్యంత వైభవంగా ఉర్సు ఉత్సవాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి గూడ ఉర్సు ఉత్సవాలు నిర్వహించినట్లు నిర్వాహకులు సయ్యద్ తాలే అలీ షాఖాద్రి తెలిపారు. ఉత్సవాల గూర్చి ఆయన వివరిస్తూ ఈ ప్రాంతంలో సాహెబుల గూర్చి వందల సంవత్సరాల చరిత్ర ఉందని చెబుతూ వారు లోక కల్యాణం కోసం పాటు పడుతూ, పాడి పంటలు సమృద్ధిగా పండలంటూ ,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునే వారిలో సాహెబులు ముఖ్యులని, వారి ఆలోచనా విధానానికి అనుగుణంగా ప్రతి సంవత్సరం వారిని మరచి పోకుండా స్మరించుకుని వారికి ప్రత్యేక ప్రార్థనలు చేసి వేడుకలు నిర్వహిస్తామని ఖాద్రి వివరించారు. కార్యక్రమంలో భాగంగా గంధం ,పూలు ,బట్టలు లాంటివి ప్రధాన వీదులగుండా ప్రార్థనలతో తీసుకెళ్లి అలంకరించడం జరుగుతుందని తెలిపారు. పై వస్తువులతో పాటు సుగంధ ద్రవ్యాలతో ఊరేగింపు కార్యక్రమం ప్రజలను ఆకర్షించింది .అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్వాహకులు ఖాద్రి వివరించారు.

## వాహనాల తనిఖీ ముమ్మరం చేసినా ఎస్సై మోహన్ రెడ్డి



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని బిచ్కుంద నుండి బాన్సువాడ వెళ్లే దారిలో బారడి పోచమ్మ గుడి వద్ద సోమవారం నాడు ఎస్సై మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేసినారు. వాహనాలను తనిఖీ చేస్తూ వాహనదారులకు ఆర్ సి బుక్కు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్... ద్విచక్ర వాహనాలకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని మరియు లారీ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ ఈ సందర్భంగా వాహనదారులకు సూచిస్తూ, ఈ మార్చి నెల వరకు వాహనాలపై ఉన్న పెండింగ్ ఫైన్ లు క్లియర్ చేసుకోవాలని అలాగే అన్ని రకాల వాహనాల ధ్రువీకరణ పత్రాలు సరిగా ఉంచుకోవాలని లేనిపక్షంలో వానాలపై జరిమానా తో పాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ వాహన తనిఖీల్లో కానిస్టేబుల్ రాధాకృష్ణ, జీవన్ తదితరులు పాల్గొన్నారు .

## డిగ్రీ కళాశాలలో ధ్యాన కార్యక్రమం



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (A) నందు విద్యార్థిని, విద్యార్థులకు మహిళా సాదికారత విభాగం ఆధ్వర్యంలో బ్రహ్మ కుమరిస్ కుమారి ఉష రాజయోగ టీచర్ చే కలశాల విద్యార్థినీ లకు మానసిక ఒత్తిడి అధిగమించడం పై అవగహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ తెలిపారు. జీవితం పై సానుకూల దృక్పథం పెంపొందించుకోవడం ఆశావాదంతో అనుకున్నవి సాధించాలి అని కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల మహిళా సాధికారత కో ఆర్డినేటర్ వై.రేవతి మేడం మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గడప గడపకు ఎమ్మెల్సీ ప్రచారం



**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలోనీ సోమవారం ఏపీ నగర్, శాస్త్రి నగర్, సుభాష్ నగర్ ఏరియాలో ఉన్న ప్రయివేటు స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లను గ్రాడ్యుయేట్లను కలిసిమొదటి ప్రాధాన్యత ఓటుగా సి అంజి రెడ్డిని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య ని ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. అలాగే కాలనీ ఏరియాలో ఉన్న గ్రాడ్యుయేట్లను కూడా కలిసి బిజెపి అభ్యర్థులను గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మల్లేష్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కన్వీనర్ బండారి దిలీప్, టీచర్ ఎమ్మెల్సీ కో కన్వీనర్ ప్రవీణ్, BJYM అసెంబ్లీ కన్వీనర్ అనిల్, మాజీ కౌన్సిలర్ సాహెబ్ రావ్, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు రాకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ను సందర్శించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :**ఎమ్మెల్సీ పట్టు బద్రుల ఎన్నికల సందర్భంగా కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ ను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ తో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓట్లు, వేసేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ బూత్ పరిసర ప్రాంతాల్లోని ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సౌకర్యాలు కల్పించాలని, స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్ లోని ఫ్యాన్లు అలాగే టాయిలెట్స్ మంచినీటి సౌకర్యం, అందుబాటులో ఉండేలా చూడాలని ఆమె అధికారుల సూచించారు, అనంతరం పోలింగ్ స్టేషన్ల ను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ సాయిలు, తదితరులు పాల్గొన్నారు,

## ఎమ్మెల్సీ ఎన్నికల రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

- **మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా..**



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని శ్రీ సద్గురు బండాయప్ప ఫంక్షన్ హాల్ లో బిచ్కుంద, జుక్కల్, మద్నూర్, డోంగ్లి మండలాల నాయకుల రివ్యూ మీటింగ్ లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "అల్ఫోర్స్" వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని క్యాడర్ ను ఆదేశించారు. పట్టభద్రుల లిస్ట్ తీసుకొని వారి ఇంటికి వెళ్లి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి మరియు ఉద్యోగ నియామకాలు తదితర అంశాలను వారికి వివరించి.. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరాలని సూచించారు.. ఇట్టి కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున అప్ప సెట్ కారు, డెలికేట్ విఠల్ రెడ్డి, బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, బిచ్కుంద పట్టణ అధ్యక్షుడు సాయిల్ రమేష్ సెట్, గోపాల్ రెడ్డి, పుల్కల్ సొసైటీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, సిద్ధప్ప పటేల్, నౌషా నాయక్, కలీం ,మద్దూర్ మండల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయ గౌడ్, రమేష్ దేశాయ్, ఉమాకాంత్ దేశాయ్, విట్టల్ గురుజి, శాంతాపూర్ వెంకటరెడ్డి, హనుమంత్ రెడ్డి, చెవుల వార్ హనుమాన్లు, పిట్లం మండలం నుంచి వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ గెలుపుకు ప్రచారం



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలో సోమవారం నాడు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరి మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ యువకులు ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు, రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యోగేష్, బిచ్కుంద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిల్ రమేష్ సెట్ కార్ ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్‌గౌడ్, ఆయిల్వార్ రమేష్, సాయిని అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు అజీమ్, అబ్బు, సతీష్ పటేల్, శ్రీనివాస్, రమేష్, రాము రాథోడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
మంగళవారం
25.02.2025


# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు ప్రత్యేక కంటి పరీక్షలు

- **నేటి వరకు 2581 విద్యార్థులకు కంటి పరీక్షలు పూర్తి.**

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:**–షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 7వ రోజు కొనసాగుతున్న ప్రత్యేక కంటి పరీక్షల కార్యక్రమంలో, కంటి చూపు లోపాలు ఉన్న విద్యార్థులకు కంటి వైద్యుల నిపుణుల ద్వారా పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవసరమైన కంటి అద్దాలను గుర్తించి, వాటిని ప్రభుత్వం ద్వారా అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం యొక్క ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యా అవసరాలను సమగ్రంగా పరిగణిస్తోంది. ఈ ప్రయత్నాలు విద్యార్థుల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో మరియు వారి విద్యా ప్రగతికి దోహదపడుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగడం ద్వారా విద్యార్థులకు మరియు సమాజానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు.

**విద్యార్థుల రవాణాకు ప్రత్యేక ఏర్పాట్లు**

ప్రతిరోజూ శంషాబాద్, మహేశ్వరం, ఆమనగల్, షాద్ నగర్ డివిజన్ ప్రాంతాల నుండి ఆర్ బి ఎస్ కే వాహనాల ద్వారా విద్యార్థులను ఆసుపత్రికి తీసుకువచ్చి పరీక్షలు నిర్వహించి, మళ్లీ వారి స్కూళ్లకు మరియు హాస్టళ్లకు తరలిస్తున్నామని పేర్కొన్నారు.

**వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని పలు సదుపాయాలు.**

ప్రస్తుత వేడి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, వారికి గుడ్డే బిస్కెట్లు మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ శ్రీనివాస రెడ్డి , హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు స్వయంగా నిర్వహించారు. సోమవారం వరకు పరీక్షలు చేయించుకున్న విద్యార్థుల సంఖ్య 281 , కాగా మొత్తం 7 రోజులలో



పరీక్షలు చేయించుకున్న విద్యార్థుల సంఖ్య 2581 మంది పూర్తి చేసుకున్నారని వైద్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు.. కంటి వైద్యులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ పద్మలత, డాక్టర్ పుష్పలత, అత్తమ్మలజిస్ట్‌లు రమేష్, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్, ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ సంధ్య, డాక్టర్ రాగిణి, డాక్టర్ కార్తీక్, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఆర్ సి టి ఆధ్వర్యంలోఘన సన్మానం



**చట్టం, నిర్మల్ ప్రతిని :** తెలంగాణ ఏక్తా సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ముజాహిద్ కి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, సిసిఐ అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి చేతుల మీదుగా శాలువాతో సన్మానించి విశిష్ట సేవ పురస్కారము అందించడం జరిగింది.షేక్ ముజాహిద్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డిని గౌరవప్రదంగా కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానం చేశారు. ఇప్పటివరకు షేక్ ముజాహిద్ ఎన్నో రక్త శిబిరాలు ఎన్నో రక్త దానాలు చేశారు మొత్తం 9965 యూనిట్లు రక్తదానం చేయడం జరిగింది అని తెలిపారు. అదే కాకుండా సమాజానికి ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్య సంబంధించిన ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేశారు. ప్రతి యువకులు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని తెలిపారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే వాళ్లలో ఆరోగ్య సంబంధించిన సూచనలు ఇవ్వాలని మోటివేషన్ చేయాలని తెలిపారు. నేను ఎప్పుడూ ప్రజలలో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు ఉపయోగపడే సేవలను చేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి, సీసీఐ ఆర్గనైజర్ ప్రవీణ, రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ అయ్యూబ్ ఖాన్, రవికుమార్, సొసైటీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హుస్మి, రాజు, కిషోర్, తదితర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ చాందలో శిఖర, నవగ్రహ ప్రాణ ప్రతిష్ట

- **ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :**లక్ష్మణ చాంద మండలం మల్లాపూర్ గ్రామంలో హనుమత్ పంచయత శిఖర నవగ్రహ ప్రాణ ప్రతిష్ట ధ్వజ,యంత్ర, శిఖర, నవగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నయ్య, తాజా మాజీ సర్పంచ్ రవి,బీజేపీ నాయకులు అడ్వాల రమేష్, ముత్యం రెడ్డి, శ్రీధర్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సోన్ మండలం శ్రీ రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి పూజ, శిఖర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మారా గంగారెడ్డి బిజెపి అధ్యక్షులు సీనియర్ నాయకులు సరికెల గంగన్న నరేష్ నర్సారెడ్డి నరసయ్య రాజేశ్వర్ సంతోష్ ప్రశాంత్ గంగన్న సాయన్న మొక్కన్న అమృత్ రాజు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధ్యాయుల గొంతుకగా వస్తున్న ఆశీర్వదించండి

- **హెల్త్ కార్డులు, కార్పొరేట్ దవాఖానాల్లో నగదు రహిత చికిత్సకు కృషి.**
- **ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీఎస్పీ అభ్యర్థి యాటకారి సాయన్న ముదిరాజ్**



**చట్టం, ముథోల్ :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీఎస్పీ అభ్యర్థి యాటకారి సాయన్న ముదిరాజ్ అన్నారు. ఆదివారం ముథోల్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సీపీఎస్ రద్దు, పాత పింఛను పునరుద్ధరణ కొరకు కృషి చేస్తన్నారు. కేజీబీవీ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించుటకు కృషి చేస్తానన్నారు. ఎంటియస్ తర్వాత టైం స్కెల్ ఇప్పించుటకు, 12 నెలల జీతం ఇప్పించుటకు, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు ఇప్పించుట తన ధ్యేయమన్నారు. తన ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని ఆయన గుర్తు చేశారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలంటే, అదేవిధంగా ఉపాధ్యాయుల పక్షాన ప్రశ్నించే గొంతుకై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలంటే తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమంలో సుంకట పోశెట్టి బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్, సింగరే సునీల్ కుమార్, బీఎస్పీ ముథోల్ అసెంబ్లీ అధ్యక్షులు మధుకర్ సంఘారే, బీఎస్పీ ఉపాధ్యక్షులు, ముథోల్ ఇంచార్జ్ పవర్ అనిల్, ఉపాధ్యాయులు గంగాధర్, భీమ్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వంతో స్పందించి... 7 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి...



**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బిజోన్ రాంనగర్ ఏరియాకు చెందిన బిల్లా వంశీ కొద్ది నెలల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందారు. మృతిచెందిన వంశీ 2001 2002 విద్యా సంవత్సరంలో అల్ఫోన్సా పాఠశాలలో చదువుకున్నాడు. అయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో వీరి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అల్ఫోన్సా పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులందరూ కలిసి భారీ మొత్తంలో 7 లక్షల రూపాయలను విరాళాంగా సేకరించారు. సేకరించిన మొత్తాన్ని తపాలా కార్యాలయంలో (నేషనల్ సేవింగ్ స్కీమ్ సర్టిఫికెట్ పథకం) ద్వారా డిపాజిట్ చేసి మృతి చెందిన వంశీ భార్య స్రవంతికి ఆ డిపాజిట్ పత్రాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు చింతనిప్పుల శ్రీనివాస్, గూడెపు నాగరాజు, ధర్మాజీ నరేష్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిపో మేనేజర్

**చట్టం /పరకాల;**పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు 25 ఫిబ్రవరి 2025 మంగళవారం రోజున "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యకమం ఉంటుందని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు, వ్యాపారస్తులు,ఉద్యోగులు, విద్యార్థులు సెల్ : 9666919190 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధికి మీ యొక్క అమూల్యమైన సలహా సూచనలు అందజేయాలని, పరకాల ఆర్టీసీ పట్ల నీకేమైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలియచేశారు.

# ప్రతిపక్ష హోదా అడుకుంటున్నారు



- **ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ ప్రవర్తన మారలేదు.**
- **అనర్హత నుంచి తప్పకోవడం కోసమే జగన్ అసెంబ్లీకి వచ్చారు.**
- **అసెంబ్లీలో వైసిపి ఎమ్మెల్యేలు చేసిన తీరుపై పోలవరం ఎమ్మెల్యే చిర్రి ఆగ్రహం.**

**చట్టం.జీలుగుమిల్లి :**అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతోనూ, స్వార్థ పూరిత పాలన సాగించిన జగన్ రెడ్డిని 11 స్థానాలకే పరిమితం చేశారని.. అయినా ఆయన తీరుపై మార్పు రాలేదని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విమర్శించారు.వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీని బాయ్ కాట్ చేసిన అంశంపై ఆయన స్పందించారు. జగన్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. మంచి చేస్తున్న ఎన్డీయే ప్రభుత్వంపై నిత్యం విమర్శలు చేస్తూ, ఏదో ఒక అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆయనకు ప్రజలన్నా, ప్రజాస్వామ్యం అన్నా, ఎన్నికల కమిషన్ నిబంధనలన్నా లెక్కలేదన్నారు. ప్రజలు వైసిపికి ప్రతిపక్ష హోదా లేకుండా చేసినా కూడా ఆయనకు బుద్ధి రాలేదన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలని గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగలడం ఏంటని నిలదీశారు. అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేల వ్యవహారశైలి వారి దిగుజారుడుతనానికి నిదర్శనంగా కనిపించిందన్నారు. ఎవరైనా అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాడటం చూస్తుంటాం కానీ..ప్రతిపక్ష హోదా కోసం పోరాడే వారిని ఇప్పుడే చూశామన్నారు. జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రజా సమస్యలపై భాధ్యత లేదన్నారు. ప్రజా సమస్యల కన్నా జగన్‌కు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదానే ముఖ్యమా? అంటూ నిలదీశారు. ప్రతిపక్ష హోదా ఒకరిస్తే వస్తుందా అంటూ ప్రశ్నించారు. సభ్యత్వాలు రద్దవుతాయని హాజరు కోసం అసెంబ్లీకి వచ్చినట్టు ఉందని కామెంట్ చేశారు. వారికి ఎమ్మెల్యేలుగా ఉండటం ఇష్టం లేకపోతే రాజీనామా చేయాలన్నారు. ప్రజల పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అసెంబ్లీలో ఉండేవారని ఎమ్మెల్యే చిర్రి వ్యాఖ్యానించారు.

# బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం



**చట్టం న్యూస్ మోస్రా :** భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఓబీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించరు. ఈ సందర్భంగా పట్టణంలోని గ్రంథాలయము, ప్రైవేట్ కళాశాలల గ్రాడ్యుయేట్ ఓటర్లతో కలిసి శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి గెలిచిన వెంటనే ప్రభుత్వము ఇవ్వాల్సిన 7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్నీ విడుదల చేయాలని శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ క్లాసెస్, యూపీఎస్సీ గ్రూప్ వన్ బ్యాకింగ్ లాంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ఏఐ ఆప్ ద్వారా ఇంటి వద్దనే కోచింగ్ తీసుకునే వసతిని కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా సెంట్రల్ నిధులతో క్రీడా ప్రాంగణాల అభివృద్ధి మరియు యువకుల ఆట ఆరోగ్యంతో కూడిన మంచి వెసులుబాటుని కల్పిస్తామని అన్నారు 317 జీవో బాధితులైన మా ఉపాధ్యాయులకు అండగా నిలుస్తామని అన్నారు. ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. లైబ్రరీలకు సొంత భవనాలు మరియు లైబ్రరీల అభివృద్ధి కొరకు అన్ని వసతులు కల్పించడం కొరకు అవసరమైన చర్యలని తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు Ex MPTC దావుగారి డాక్కయ్య, అర్సపల్లి సాయి రెడ్డి, చీకట్ల రాజు, రాజాసింగ్, వినోద్, విశాల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు మీద దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలి




- **పరకాల ఆర్డీవో డాక్టరు కె. నారాయణ**

**చట్టం న్యూస్ ;**రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలను ననుసరించి పరకాల మండల పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉత్తీర్ణత, వ్యక్తిత్వ వికాసంపై కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీవో కె నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లి తండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత మోటివేటర్ దిలీప్ కుమార్ దాదాపు 2 గంటల పాటు విద్యార్థులకు చదవడం, జ్ఞాపకశక్తి పెంచుకోవడం, పరీక్షలు రాయడంలో మెళకువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్ణయించుకుని దాన్ని చేరుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. తహసీల్దారు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లి తండ్రులు ఉపాధ్యాయులు సంతోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పరకాల బాలుర గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ మధు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు

# MLC ఎన్నికల ప్రచారంలో నారాయణరావు పటేల్



**చట్టం తానూర్ :** తనూరు మండలం లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ముథోల్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఇన్చార్జ్ బోస్లే నారాయణ్ గ్రాడ్యుయేట్ల సమావేశంలో మాట్లాడారు.నరేందర్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తాము. సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ప్రభుత్వం రాగానే 50వేలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. కావున గ్రాడ్యుయేట్లు అందరూ ఆలోచించి మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముథోల్ నియోజకవర్గం నుండి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, మాజీ ఎంపీపీ భోజరాం పటేల్, కోఆప్షన్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు


# అంబేద్కర్ విగ్రహం ముందు అధ్యాపకుల నిరసన..



**(చట్టం కామారెడ్డి ప్రతి నిధి )**అంబేద్కర్ విగ్రహం ముందు ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు నిరసన తెలిపారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయుల టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను తప్పుడు ఫిర్యాదుతో తొలగించారని ఆరోపిస్తూ..జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ బాలు మాట్లాడుతూ.. తుది జాబితాలో ఉన్న ఓట్లను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తొలగించడం సరికాదన్నారు. తుది జాబితాలో ఉన్న వారందరినీ ఓటు వేయడానికి అనుమతించాలని, ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని కోరారు. మహేందర్ రెడ్డి పేరుతో తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందని, కొందరు ఎమ్మార్వోలు అవగాహన లోపంతో ప్రైవేటు అధ్యాపకులు, ఉపాధ్యాయుల ఓట్లను తొలగించారన్నారు. అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేసి తుది జాబితాలో ఓట్లు వచ్చిన తర్వాత ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. తప్పుడు ఫిర్యాదు చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమకు అనుకూలంగా ఓటు వేయరనే దురుద్దేశంతో ఒక ఉపాధ్యాయ సంఘం వారు ఈ పనిని చేయడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నత విద్యావంతుల ఓట్లను తొలగించడం చాలా బాధాకరమని, దీనిపైన జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అర్హులైన వారందరి ఓట్లను యధాతథంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల సంఘం పట్టణ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, భీమా గౌడ్, రవి, శ్రీధర్ లు పాల్గొన్నారు.

# కారును ఢీకొన్న లారీ.. ...

- **కుంభమేళా నుంచి తిరిగొస్తుండగా ఘటన...**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)**కుంభమేళా నుంచి తిరిగి వస్తుండగా కారును వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొంది. బలంగా డాష్ ఇవ్వడంతో కారు నాలుగు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారులోని నలుగురు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన సదాశివనగర్ మల్లుపేట, పద్మాజీవాడి మార్గమధ్యలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. సదాశివనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రయాగ్ రాజ్ నుంచి కారులో కుటుంబ సభ్యులు హైదరాబాద్ వెళ్తున్నారు. పద్మాజీవాడి, మల్లుపేట గ్రామాల మధ్య నాగ్ పూర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న లారీ.. కారును వేగంగా ఢీకొంది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స చేయించి బస్సులో హైదరాబాద్ పంపించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీ సాధికారిత సంఘం నేతలకు విజ్ఞప్తి



**రాజన్న సిరిసిల్లా ప్రతినిధి :**రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం బీసీ సాధికారిత సంఘం గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయుట కొరకు ఈ నెల ఆఖరున రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం సమన్వయ కమిటీ సమావేశాన్ని వేములవాడలో ఏర్పాటు చేయనున్నట్లు బీసీ సాధికారిత సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ కమిటీల గురించి,మండల కమిటీల గురించి,అనుబంధ సంఘాలయిన విద్యార్థి,యువత,మహిళ కమిటీల గురించి చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సామావేశమునకు బీసీ కులాలకు చెందిన వివిధ బీసీ కుల సంఘాల జిల్లా అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను ఆహ్వానించుటకు కొరకు వారి అడ్రస్ లు ఫోన్ నెంబర్స్ పంపించగలరని కోరారు. మార్చి నెల చివరలో వేములవాడలో జరుపతలపెట్టిన బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల సమావేశం ఏర్పాటు గురించి, అన్ని కుల సంఘాల జిల్లా అధ్యక్షులతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉన్నందున త్వరగా వారి వివరాలను పంపాలని తెలిపారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్ట్ లు చేసిన వ్యక్తి రిమాండ్ కి తరలింపు



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ లు చేసిన వ్యక్తిపై కేసునమోదు చేసి రిమాండ్ కి తరలింపు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వేములవాడ దేవస్థానంకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్ట్ లు చేస్తున్నా షామీర్ పెట్ ,మేడ్చెల్ ,మల్కాజిగిరి కి చెందిన నూనెముంతల రవీందర్ గౌడ్ (43) పై వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ఆదివారం రోజున రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాల వేదికగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని,జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాలు అయిన ఫెస్ బుక్ , ట్విట్టర్,ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూప్స్ లలో ఒక వర్గాన్ని కానీ ఒక మతాన్ని కానీ కించపరిచేలా, రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం,విద్వేషాన్ని దుష్ప్రచారం చేయడం ,ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టిన, వ్యాప్తి చేసిన ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- **సబ్ కలెక్టర్ కిరణ్మయి**



**చట్టం నిజాంసాగర్ :**పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. సోమవారం మహమ్మద్ నగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వంటశాలను పరిశీలించి, భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని కోరారు. నాణ్యమైన విద్య అందించాలని, సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు పొందాలని మంచిగా చదివి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పరీక్షల్లో ఫేయిలయ్యే విద్యార్థులను గుర్తించి వారు ఏఏ అంశాల్లో వెనకబడ్డారో తెలుసుకొని వాటిలో ఉత్తీర్ణత పొందేలా వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేక తరగతుల ద్వారా విద్య బోధన జరగాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు పరీక్షల భయం, బిడియం విడిచి పెట్టాలన్నారు. విద్యార్థుల జీవితంలో పదవ తరగతి అనేది తొలిమెట్టు లాంటిది ఆమె అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సవాయి సింగ్, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రాజ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలి

- **పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి**



**చట్టం నిజాంసాగర్ :** ఈ నెల 27న జరగనున్న మెదక్ నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. సోమవారం నిజాంసాగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న నీటి వసతి, విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, ర్యాంప్ సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తహసిల్దార్ బిక్షపతిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పోలింగ్ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. సబ్ కలెక్టర్ వెంట తహిసిల్దార్ బిక్షాపతి,ఎంపీడీవో గంగాధర్, రెవెన్యు ఇన్స్పెక్టర్ సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపై డీకే అరుణ ఫైర్..

- **రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం..**
- **బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ..**




**(చట్టం కామారెడ్డి ప్రతినిధి )**ముఖ్యమంత్రి రేవంత్ దిఅనుభవం లేని పాలన అని, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి తరపున ఆమె సోమవారం కామారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో డీకే అరుణ మాట్లాడారు. 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎస్ ఎల్ బీసీ లో చిక్కుకున్న ఉద్యోగుల గురించి పట్టించు కోకుండా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం లో పాల్గొనడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉందని, తెలంగాణలో త్వరలో జరిగే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్, బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, ఉన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, తదితరులు పాల్గొన్నారు

## చల్లా పరామర్శ...



**చట్టం /పరకాల ;**సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తల్లి బంగరమ్మ శనివారం రోజున మృతిచెందగా నేడు హన్మకొండలోని వారి నివాసంలో ఆమె కుటుంబసభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బంగరమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు,గురిజపల్లి ప్రకాష్ రావు, లేతాకుల సంజీవ రెడ్డి,చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,పోలీస్ ధర్మారావు,పుంద్రు జైపాల్ రెడ్డి, అంకతి నాగేశ్వర్ రావు,సుంకరి శివ,దుబాసి నవీన్ తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి ప్రతిభ పాఠవ పోటీలలో చర్లపల్లి విద్యార్థుల ప్రభంజనం



**చట్టం /పరకాల;** హన్మకొండ జిల్లా నడికుడ మండల స్థాయిలో నిర్వహించిన పఠన, లిఖిత, గణిత ప్రతిభ పాఠవ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో పాల్గొన్న చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పఠన,లిఖిత, గణిత ప్రతిభ పాటవ పోటీలలో పాల్గొని తమ సత్తా చాటి, మండల విద్యాశాఖ అధికారి హనుమంత రావు చేతులమీదుగా బహుమతి మరియు సర్టిఫికెట్స్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, విద్యార్థులు జస్మిత, తనుశ్రీ,అఖిల,రితిక, హరిప్రియ, వశిష్ట భార్గవ, గగన్ వాల్మీకి, హిమాన్స్ రెడ్డి, హర్షిత్, అర్జున్ రెడ్డి, మన్విత్ పాల్గొన్నారు.

## సరోత్తంరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

- **డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్**



**చట్టం /పరకాల;** నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని కోరుతూ పరకాల పట్టణంలోని పాఠశాలల్లో బిజెపి మండల అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల లోని వివిధ విద్యాసంస్థలు విధులు నిర్వహిస్తున్న ఓటర్ లనుబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యలపై గళం ఎత్తుతూనే ఉన్నారని, జీవో 317పై పోరాడారని, ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి ముఖ్యులని పేర్కొన్నారు. సరోత్తం రెడ్డి గెలుపే ఉపాధ్యాయుల గెలుపు అని ఉపాధ్యాయులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి లాల్, పరకాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు సంగా పురుషోత్తం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కులగనన సర్వే, ఎస్సీ వర్గీకరణ తో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుంది ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం /పరకాల ;**కులగనన సర్వే, ఎస్సీ వర్గీకరణ తో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలు, డివిజన్ ల లోని సమన్వయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కులగన్న సర్వే చేసిన తీరుపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు.ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో చేసిన తీర్మానంపై గ్రామాల్లో కి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు.గత 15 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆరోగ్యానికి ఇలా అమలుతీరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోయి చర్చించాలన్నారు.గ్రామ/వార్డులలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వారి 10 సంవత్సరాల పాలనలో విఫలమైన తీరుపై చర్చించాలన్నారు.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయుటకు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించాలన్నారు.కులగనన, ఎస్సీ వర్గీకరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామాల్లోని ప్రజలకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- **యూట్యూబ్, బిఆర్ఎస్ ఛానల్ లా అసత్య దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలి..**
- **రైతుల పంట పొలాలకు విద్యుత్ అంతరాయం ఎక్కడ జరగలేదు.**
- **మీడియా సమావేశంలో కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి...**

**చట్టం, కొత్తగూడ:** రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేదల పక్షాన ఉంటుందని కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి పేర్కొన్నారు.. సోమవారం నాడు కొత్తగూడ మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు వజ్జా సారయ్య అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో సుంకరబోయిన మొగిలి మాట్లాడుతూ గత కొన్ని రోజుల కిందట మండలం లోని సాదిరెడ్డిపల్లి సబ్స్టేషన్ ఎదుట కొంతమంది రైతులను కావాలనే ప్రభుత్వంకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టాడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన పూర్తిగా ఖండిస్తున్నామని, సాదిరెడ్డిపల్లి, ఎంచగూడెం, కోనాపురం గ్రామాలలో ఉన్నటువంటి విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేదని కొంతమంది కావాలని బిఆర్ఎస్ నాయకులు మరియు బిఆర్ఎస్ అనుబంధం ఛానల్ మరియు యూట్యూబ్ వాళ్లు కావాలని కాంగ్రెస్ పార్టీ మీద మరియు స్థానిక శాసన సభ్యురాలు, మంత్రి సీతక్క కు వస్తున్న ఆదరణ తట్టుకోలేక ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నటువంటి అసత్య ప్రచారాలను ప్రజలు వెంటనే తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.. రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వంలో ఎన్నడు లేని విధంగా ఏజెన్సీ మండలాలకు కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతుంటే , టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టితోనే బత్తులపల్లి, మదగూడెం గ్రామాలలో రైతులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా ప్రత్యేక సబ్ స్టేషన్ లు మంజూరు చేయించినట్లు, ఉన్న సబ్స్టేషన్లలో కూడా మెంటెనెన్స్ పనులు జరుగుతున్నాయని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.. గత ప్రభుత్వ కాలంలో ఏజెన్సీ ప్రాంతమంతా కూడా అభివృద్ధికి నోచుకోలేదని, మంత్రి సీతక్క సారథ్యంలో ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ గంగారం మండలాలకు కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గ్రామం నుంచి గ్రామానికి, గ్రామం నుంచి మండల కేంద్రానికి,మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి కనెక్టివిటీని పెంచేందుకు రహదారుల మంజూరులో




రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపడుతుందని మొగిలి అన్నారు.. సోషల్ మీడియాలో యూట్యూబ్ ఛానల్ పేరుతో కొంతమంది కావాలని పని కట్టుకొని కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని , సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ఈ దుష్ప్రచారాలని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా రైతు పక్షపాతి గానే ఉంటుందని ఆయన పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్యతో పాటు టిపిసిసి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్ర జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీపీ బానోత్ విజయ, డిసిసి ప్రధాన కార్యదర్శి రూప్సింగ్, లావణ్య వెంకన్న, మండల అధికార ప్రతినిధి ఈర్ప రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్ , మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపన్న, మాజీ ఎంపీటీసీ హలవత్ సాలుకిసురేష్, జిల్లా ఓబీసీ నాయకులు వల్లేపు రంజిత్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు నోముల ప్రశాంత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీహరి, సిరిగిరి సురేష్, మాజీ సర్పంచ్ రణధీర్, బీసీ సెల్ నాయకులు వేణు, కాట్రోజు బిక్షపతి, సోలం వెంకన్న, బోడ ఈర్య, గుంటుక శ్రీను, చొప్పరి కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు..

## రేవంత్ సిద్దుల గుట్ట సాక్షిగా ఇచ్చిన హామీలు ఏమైనాయి..? అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల మరియు టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల్లో భాగంగా చంద్రశేఖర్ కాలనీలోని రీజినల్ లైబ్రరీలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాదు జిల్లాకు ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు.జాబ్ క్యాలండర్ ధ్వరా ప్రభుత్వం ఇస్తానన్న 2 లక్షల ఉద్యోగాలలో నిజామాబాదు యువతకు ఎన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారో సమాధానం చెప్పాలన్నారు, నిరుద్యోగులకు ఎంత మందికి 4వేల భృతి ఇచ్చారో, ఎంత మంది నిజామాబాదు ఆడపడుచులకు 2500 ఇచ్చారో, ఎంత మంది 18 సం" నిండిన ఆడబిడ్డలకు ఎలక్ట్రికల్ స్కూటీలు ఎన్ని ఇచ్చారో రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.6 వేల కోట్ల ఫీ రియంబర్స్మెంట్ బకాయి కారణంగా sc, st,bc పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరం అయ్యే దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించించదని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో హిందూ దేవుళ్ళపైన ప్రమాణాలు చేసి ఇచ్చిన హామీలను ఏ గంగలో కలిపారని ప్రశ్నించారు, సిద్దుల గుట్ట మీద ఒట్టు పెట్టి ఇప్పటి వరకు ఒక్క హామీ నెరవేర్చకుండా ఏ మొఖం పెట్టుకొని నిజామాబాదుకు ఓటు అడగటానికి వచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.తెలంగాణ రాష్ట్రాసాధనకు అమరులైన ఉమ్మడి నిజామాబాదు జిల్లా ఎన్ని అమరుల కుటుంబాలకు 25 వేలు, ఉపాధి అవకాశాలు కల్పించారో, ఎంత మంది నిజామాబాదు జర్నలిస్ట్ సోదరులకు ఇందిరమ్మ ఇండ్లు, వారి సంక్షేమనికి ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగుల తరుపున మండలిలో ప్రశ్నించే గొంతు వినపడాలంటే బిజెపి బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, బీజేపీ నాయకులు వినోద్, మాస్టర్ శంకర్, గంగాధర్, మఠం పవన్, ఆనంద్, సాయి ప్రవీణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** న్యాయవాదులు, బ్యాంకు మరియు ఇన్సూరెన్సు కంపెనీల మేనేజర్లు, ఆర్ టి సి సూపరింటెండెంట్ లతో నేషనల్ లోక్ అదాలత్ సమన్వయ సోమవారం జయశంకర్ భూపాలపల్లిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు హాజరయ్యారు. అయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలనీ, సమన్వయముతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకుంటే కలిగే లాభాలను ప్రజలకు తెలియజేయాలని వారు అన్నారు. బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు, ఆర్ టి సి లో పెండింగ్లో ఉన్నటువంటి ప్రీ లిటిగేషన్ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని జడ్జి సూచించారు. 08/03/2025 రోజున జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో అందరూ పాల్గొని పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.జయరాం రెడ్డి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక న్యాయవాదులు వేషాల రవీందర్ సంగేమ్ రవీందర్, రజినీకాంత్ ఇందరపు శివకుమార్ & ఎస్ ఆర్ టి సి బస్సు డిపో సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :**రాజన్న సిరిసిల్ల జిల్లా,తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరీస్వామి వారిని సోమవారం రోజున భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. రాజన్నను దర్శించుకొనే ముందు ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికారు. కోడె మొక్కును చెల్లించుకొని అనంతరం స్వామివారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు.కొండగట్టులో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేభక్తుల కొంగు బంగారం.భక్తులు కోరిన కోర్కెలను తీర్చే జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అంజన్నను వేములవాడ రాజన్న దర్శనం అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజానంతరం పండితులు ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే.. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని వేదభూమి అయిన ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి వారిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయంలో యమధర్మరాజును దర్శించుకుని లక్ష్మీ నరసింహస్వామి వారిని, వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఈ క్షేత్రం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని, స్వామి వారి దయ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించానని తెలిపారు. ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**చట్టం /పరకాల ;**శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20002001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆరు నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి, నాడు గురువులను నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాలలో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వినుకొండ సీతారామన్న, బెజ్జంకి పూర్ణ చారి, పి ప్రదీప్ కుమార్, ఆర్. జయపాల్ రెడ్డి, వై. జీవన్ కుమార్, కే. రాజేష్, పి. సతీష్, ఈ. కిషోర్, ఆర్. శ్రీధర్, ఎం. మజీనీత్, టీ. విద్యాసాగర్, ఎస్కే. అంజాద్, ఆర్. రాజు, ఎం. ప్రభాకర్, పి. స్వాతి, డి. సంధ్య రాణి, బి. జ్యోతి, ఎం. కవిత, ఏ. ప్రణీత, ఎం. సుమత, తదితరులు పాల్గొన్నారు.

## అల్మాజీపూర్ గుమ్మాస్ (దర్గా) ఉర్సు లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి )**ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజీపూర్ గ్రామంలోని
పురాతన కట్టడం అయిన గుమ్మాస్ (దర్గా) వద్ద ప్రతీ సంవత్సరం ఉర్సు కార్యక్రమాన్ని హిందు ముస్లీం సోదరులు కలిసి ఘనంగా నిర్వహించుకుంటారు. అందులో భాగంగా సోమవారం ఉర్సు కార్యక్రమంలో ఆహ్వానం మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, ఎల్లరెడ్డి మండల మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, మాజీ ఎంపిటీసీ షేకావత్ అలి, అల్మాజీపూరు గ్రామ మాజీ సర్పంచ్ దత్తు తదితరులున్నారు.

## జియో ట్యాగ్ లేని మగ్గాలకు జియో ట్యాగ్ వేయాలి

- **నేతన్నలందరికీ త్రిఫ్ట్ పథకం వర్తింప చేయాలి. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెంకట్రాములు.**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :**రాష్ట్రవ్యాప్తంగా జియోట్యాగ్ లేనిమగ్గాలన్నింటికి జియోట్యాగ్ వేసి నేతన్నలందరికీ మరియు అనుబంధ కార్మికులకు నేతన్న పొదుపు పథకం (త్రిఫ్ట్) వర్తింపజేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత అభయ హస్తం అమలును వేగవంతం చేసి అర్హత కలిగిన నిజమైన చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. గత 12 ఏళ్లుగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించనందున సహకార వ్యవస్థ నిర్వీర్యమైందని, ఈ ప్రభుత్వం కూడ ఎన్నికలు నిర్వహిస్తామని పదేపదే ప్రకటిస్తూనే మరోవైపు మాటిమాటికి వాయిదా వేయడంలో అంతర్య మేమిటన్నారు. సహకార వ్యవస్థను కాపాడాలనే చిత్తశుద్ధి ఉంటే కాలయాపన చేయకుండా చేనేత సహకార సంఘాలకు మరియు టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలంటి ఏమి కొనలేని తినలేని పరిస్థితులలో చేనేత కుటుంబాల వారు కడుదుర్భరంగా బతుకులు వెళ్లదీస్తున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని పెరిగిన ధరలకు అనుగుణంగా చేనేత కార్మికుల కూలీ రేట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేత రుణాలను మాఫీ చేస్తామన్న వాగ్దానం నేటికి నెరవేరలేదని వెంటనే నేతన్నల అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు తదితర సంస్థలను పునరుద్ధరించాలని, కేంద్ర బడ్జెట్ ని సవరించి చేనేత పరిరక్షణ కార్మికుల సంక్షేమానికి అభివృద్ధి కోసం చేనేత రంగానికి 5000 కోట్ల నిధులు కేటాయించాలని చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

## విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్

- **POCSO చట్టం క్రింద కేసు నమోదు**

**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ కనపర్తి బ్రమ్మం పై POCSO చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు చందుర్తి సి.ఐ వేముకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...కొనరావు పేట మండలం పల్లె నిజామాబాద్ గ్రామంలోని ZPHS పాఠశాలలో పోలీస్ అక్క కానిస్టేబుల్ మహిళ చట్టాలపై, షీ టీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా కొంత మంది విద్యార్థులు పోలీస్ అక్క వద్దకు వచ్చి కనపర్తి బ్రమ్మం అనే టీచర్ కొద్ది రోజులుగా క్లాస్ రూమ్ లో విద్యార్థునుల పట్ల బ్యాడ్ టచ్ చేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నడాని ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి పోలీస్ అక్క పిర్యాదు మెరకు టీచర్ కనపర్తి బ్రమ్మం పై POCSO చట్టం క్రింద కేసు నమోదు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ఈ రోజు రిమండ్ కి తరలించడం జరిగిందని సి.ఐ తెలిపారు.

## ఫకీరాబాద్ లో ఉచిత కంటి వైద్య శిబిరం



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండలం ఫకీరాబాద్ గ్రామంలో బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో వంద మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 20 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు కార్యక్రమ నిర్వహన ఇంచార్జ్ హనుమంతరావు తెలిపారు. కంటి సమస్యలను నిర్ధారణ అయిన వారికి బోధన్ లోని లయన్స్ కంటి ఆస్పత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడుతుందని డాక్టర్ అజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్, జిపి వాటర్ మాన్ రాజు, సిబ్బంది సురేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన ప్రణాళికతో, ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు, మహాశివరాత్రి జాతర

- ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అధికారులు, సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ 25,26,27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతరకు సంబంధించి ఈరోజు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పి లు, సి.ఐ, ఆర్.ఐ, ఎస్.ఐలతో భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ఈ నెల 27 తేదీన జరుగు ఎమ్మెల్సీ (MLC) ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండలని, ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ ప్రక్రియ సజావుగా,నిష్పక్షపాతంగా సాగేందుకు వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారులను ఎస్పి ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 41 పోలింగ్ కేంద్రలో 23, 347 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత..ఈ నెల 25, 26, 27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతర సందర్భంగా పోలీస్ శాఖ తరుపున సుమారు 1500 పోలీస్ అధికారులు, సిబ్బంది తో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వివిధ ప్రాంతాల్లో బందోబస్తు లో ఉంటే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వివిధ శాఖల సమన్వయంతో సుదూర ప్రాంతాల నుండి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో రాజన్న దర్శన అయ్యేలా చూడాలన్నారు. పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద, పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉండే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్రణ చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలు ప్రతి ఓటర్ ను కలవాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల తో మన సత్తా చాటాలి
- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**చట్టం, భైంసా :** ఎన్నికల గడువు సమీపిస్తున్నందున ప్రతి కార్యకర్త, ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు మన అభ్యర్థులకు వేయాలని కోరాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. సమయం రెండు రోజులే ఉండడంతో ఓటర్లను నేరుగా గాని, ఫోన్ చేసి ఓటును అభ్యర్థించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పేలా బిజెపి కార్యకర్త ముందుకు సాగి, విజయమే లక్ష్యంగా పని చేయాలన్నారు. రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే రానున్న రోజుల్లో తెలంగాణలో మన ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. బైంసా మున్సిపాలిటీలో కాషాయ జెండా ఎగరవేసేందుకు మార్గం సుగమమవుతుందన్నారు.

## తూప్రాన్ లో ఉచిత చికెన్, ఎగ్ మేళ

- బర్డ్ ఫ్లూ పై అపోహలు తొలగించేందుకు ప్రయత్నం




**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి వైరస్ ద్వారా కోళ్లు చనిపోతున్నాయని సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం కావడంతో ఏకంగా ఫౌల్ట్రి వ్యాపారం పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రజల్లో నెలకొన్న అపోహ తొలగించేందుకు సోమవారం సాయంత్రం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట రోడ్డుపై టెంట్ వేసి 200 కేజీల చికెన్ కర్రీ వండి, 2వేల కోడి గుడ్లు ఉడకబెట్టి ఉచితంగా పంపిణీ చేశారు. వెంకాబ్ చికెన్ ఫౌల్ట్రి ఆధ్వర్యంలో ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించేందుకు ఉచిత మేళ నిర్వహించారు. వంద డిగ్రీల ఉష్ణోగ్రత లో చికెన్ కర్రీ వండి పెట్టడం వల్ల ఎలాంటి వైరస్ సోకదని శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. దీనితో పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి చికెన్ కర్రీ బాయిల్డ్ ఎగ్స్ కడుపునిండా ఆరగించి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర హ్యాచరిస్ ప్రైవేట్ లిమిటెడ్ గజ్వేల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచిత చికెన్, ఎగ్ మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కనకారెడ్డి, మరియు కంపెనీ ప్రతినిదులు పాల్గొన్నారు. ఏ వన్ చికెన్ సెంటర్ యజమాని రవీందర్ రెడ్డి తోపాటు చికెన్ సెంటర్ ల యజమానులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తరగుతులను పరిశీలించిన ఎంపీడీవో



**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కంగ్టి మండల తడ్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను మండల అభివృద్ధి అధికారి సత్తయ్య సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షిక పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రత్యేక తరగుతలకు అటెండ్ కావాలని శ్రద్ధాతో చదవాలని, ప్రతి విద్యార్థి 10/10 మార్కులు సాధించి స్కూల్కు ఉపాధ్యాయులకు తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులను ఉన్నారు.


## పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలి



**చట్టం మెదక్ ప్రతినిధి :** పోస్టర్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులు సద్విని యోగం చేసుకోవాలని డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని , డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో 118 ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించాల్సి ఉండగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో 65 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఓటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను నోడల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ నవీన్ సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అకాడమిలో...

- వివిధ దేశాల సివిల్ సర్వీస్ అధికారులకు అతిధి ఉపన్యాసం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (NCGG) ఆధ్వర్యంలో సౌత్ ఈస్ట్ ఆసియా మరియు ఇండియన్ ఓసియన్ రీజన్ కు సంబంధించిన దేశాల యొక్క సివిల్ సర్వెంట్స్ కు స్థానిక పాలనలో సామర్థ్యాల పెంపు అనే అంశంపై శిక్షణను ను ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఆహ్వానించి స్థానిక పాలన లో సమర్థ్యాల పెంపుపై వివిధ దేశాల సివిల్ సర్వెంట్లకు అతిధి ఉపన్యాసం ను ఇప్పించడం జరిగింది. ఈ సంధ్బంగా మెదక్ జిల్లా కలెక్టర్ మన రాష్ట్రంలో అమలవుతున్న స్థానిక పాలన పై సుదీర్ఘంగా తన అనుభవాలను పంచుకోవడం జరిగిందన్నారు. ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.వాళ్లందరికీ కొన్ని విలువైన సలహాలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం కూడా జిల్లా కలెక్టర్ బంగ్లాదేశ్ స్థాయి సివిల్ సర్వీస్ అధికారులకు ఢిల్లీ లోమరియు ట్రైనీ సివిల్ సర్వీసు అధికారులు కు ముస్సోరి ఐఏఎస్ అకాడమీ లో అతిథి ఉపన్యాసం ఇస్తూ తన అనుభవాలను పంచుకోవడం జరిగిందని తెలిపారు.

## పట్టభద్రులు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి వైపే

- కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి.
- ఏడాదిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల పక్షపాతి



**చట్టం, మెదక్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో యువతకు నైపుణ్యాల కల్పనకు స్కిల్ యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ కు పట్టం కట్టండి. పట్టబద్రులకు నిరుద్యోగ జేఏసీ నేతలు రాష్ట్ర నాయకులు జోగినాథ్ యాదవ్, బాలసాయి హరిప్రసాద్ లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిక్షణం నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక ఏడాదిలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపే పట్టబద్రులు ఉన్నారని నిరుద్యోగ జేఏసీ నేతలు జోగినాథ్ యాదవ్, బాలసాయి హరిప్రసాద్ అన్నారు. సోమవారం గజ్వేల్ నియోజక వర్గం నియోజకవర్గంలోని తూప్రాన్ లో పట్టభద్రులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగ జేఏసీ నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గత పది ఏళ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నిరుద్యోగులకు పెద్దపీటవేస్తూ అధికారం చేపట్టిన ఏడాదిలోనే 56వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు భరోసాగా నిలబడుతూ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలతో పాటు ఉపాధి కల్పన మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్న విషయాన్ని నిరుద్యోగులు గమనించాలన్నారు. గత నెలలో దావోస్ వేదికగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో తెలంగాణకు రూ. ఒక లక్ష అరవై అయిదు వేల కోట్ల పెట్టుబడులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు మెరుగైన వృత్తి నైపుణ్యాలను కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పి అత్యుత్తమ ప్రమాణాలతో వివిధ రంగాలలో శిక్షణ అందిస్తుందన్నారు. దానికి తోడు విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పొందేలా ప్రతి నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పి అత్యుత్తమ విద్యను అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. తెలంగాణలోని పట్టబద్రులు చైతన్యవంతులని తమకు అన్ని విధాల న్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి సేవలను వారు అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు శ్రీకాంత్ బద్రునాయక్, శ్రావణ్, శివకుమార్, నరేందర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన వరకవి సిద్ధప్ప ప్రాజెక్టు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల (స్వ.ప్ర.) తెలుగుశాఖ విద్యార్థుల పరిశోధన చేస్తున్న వరకవి సిద్ధప్ప రచనల తాత్త్వికత భజన మండళ్ల సేవ అనే ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది. సిద్దిపేట జిల్లా గుండారెడ్డిపల్లికి చెందిన రాజయోగి వరకవి సిద్ధప్ప తెలంగాణ తొలితరం పారమార్థాక యోగులలో ఒకరు. వీరి కీర్తనలు, పద్యాలు తెలుగుప్రాంతాలు నలుమూలలా విశేషప్రాచుర్యం పొందాయి. తెలంగాణ వ్యాప్తంగా సిద్ధప్ప శిష్యులు, ప్రశిష్యులు వారి నిర్వహణలో ఆశ్రమాలు ఉన్నాయి. ఈ కోవలో నిత్యం సిద్ధప్ప రచనల తాత్త్వికచింతన ప్రకటింపబడుతుంది. కనుక సిద్ధయోగం, జ్ఞానయోగం, పారమార్థికత, ఆధ్యాత్మికత, నైతిక విలువలు, సంఘసంస్కరణ మొదలైన అంశాలలో సిద్ధప్ప చేసినకృషిని వీరు దశదిశలా ఎట్లా ప్రటారం చేస్తున్నారో, వాటి విలువలు, వర్తమాన సమాజానికి అవి ఎట్లా అవసరం అనే విషయంపైన అధ్యయనమే ఈ ప్రాజెక్టుకు నేపథ్యం. తెలుగుశాఖ అధ్యక్షులు డా. మట్టా సంపత్కుమార్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధక విద్యార్థులు పవన్ ప్రహ్లాద్, భాను ప్రసాద్, పూజిత, నిఖిత, రాజు, భార్గవి గుండారెడ్డిపల్లి గ్రామాన్ని, సిద్ధప్ప ఆశ్రమాన్ని సందర్శించి ప్రత్యక్షంగా సమాచారం సేకరించుకున్నారు. గ్రామంలోని రాజారెడ్డి, కనుకయ్య వంటి సిద్ధప్ప శిష్యగణాన్ని, ఎనుగందుల మల్లయ్య, చాకలి మల్లయ్య వంటి భజనపరులను కలిసి, సాహిత్య వివరాలు తెలుసుకుని, కీర్తనలు పద్యాలు పాడించుకుని విషయాన్ని విశ్లేషించుకున్నారు. బిక్కనూరు, జంగంపల్లె, పల్వంచ, వింజపల్లి, బోరిగాం, వలిగొండ, రెంజల్ మొదలైన గ్రామాలలోని భజనమండళ్ల నుండి ఫోనుద్వారా అవసరమైన విషయాలను సేకరించి విశ్లేషించుకున్నారు. సిద్ధప్ప తాత్త్వికతను భజనమండళ్లు ప్రచారంలో నిలబెడుతున్న గ్రామాలలోని భక్తుల ఆరోగ్యం, మానసిక శారీకర స్థిరత్వం బాగుందని, ఆయా గ్రామాలలో సామాజిక ఐకమత్యం, ప్రశాంతమైన జీవనం, నైతిక విలువల పాటింపు బాగున్నాయని, సివిల్ క్రిమినల్ కేసులు, కక్షలు కొట్లాటలు తక్కువగా నమోదవుతున్నాయని విద్యార్థులు ఈ పరిశోధన ద్వారా నిర్ధారణ చేయగలిగారు. ఈ పరిశోధనలో విద్యార్థులకు పర్యవేక్షణునితోబాటు, తెలుగుశాఖ అధ్యాపకులు పిట్ల దాసు, నారోజు వెంకటరమణ, కడారిసాయి సురేశ్ అవసరమైన ప్రోత్సాహాన్ని అందించారు.

## ఘనంగా సంతోష్ డెంటల్ హాస్పిటల్ వార్షికోత్సవ వేడుకలు

- హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ప్రముఖులు





**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ చౌరస్తాలోని సంతోష్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ కేర్ ఇంప్లాంట్ సెంటర్ ఏడవ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి తదితరులు హాజరు కావడం జరిగింది. హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో పాటు తదితరులను ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ కల్లూరి సంతోష్ కుమార్, ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన అందరితో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పబ్బా రమేష్ గుప్తా, శివ్వంపేట ఎంపీపీ మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ సభ్యులు మహేష్ గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, బి ఆర్ఎస్ శివ్వంపేట మండల శాఖ అధ్యక్షులు రమణ గౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, నాయకులు గొర్రె వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, కల్లూరి వెంకటేష్, మర్రి మహేందర్రెడ్డి, ఆకుల శ్రీనివాస్, యాదవ్ గౌడ్, లాయక్, అప్పల మహేష్, పైనం సందీప్, బాదే పెద్ద వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం



**చట్టం న్యూస్ మోస్రా ;** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని గోవురు గ్రామ శివారులో నిజామాబాద్ బాన్సువాడ రహదారి పైన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై ఇంటికి తిరిగి వెళుతున్న వ్యక్తి ఎదురుగా డీసీఎం వ్యాన్ వచ్చి టక్కర్ ఇవ్వడం వలన బోధన్ మండల్ భవానిపేట్ గ్రామానికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినాడు విషయం తెలుసుకున్న వర్ని ఎస్ఐ గోకుల రమేష్ సంఘటన స్థలం కి వచ్చి మృతి చెందిన వ్యక్తి కి సంబంధించిన కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు

## తప్పుడు వార్త రాసిన పేపర్ ను తగలబెట్టిన దళిత నాయకులు



**చట్టం భీంగల్ ;** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామంలో దళితులకు, కొందరు ఉన్నత సామాజిక వర్గం వారికి మధ్య డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంబంధించి ఒక ఫ్లెక్సీ వివాదం ముదురుకుంది, దానిపైన ఇరు వర్గాలు పోలీసువారిని ఆశ్రయించడం జరిగింది. అయితే ఆ యొక్క వివాదం విచారణలో ఉండి, పరిష్కారం తేలకముందే ఆ వివాదానికి ముఖ్య కారకులు అని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈనాడు పత్రికకు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి అదే గ్రామానికి చెందిన ఒక విలేకరి తన సొంత తప్పుడు నిర్ణయంతో కొందరు అధికారుల పేర్లను వుటంకిస్తూ "ముగిసిన ఫ్లెక్సీ వివాదం" అని తప్పుడు ప్రకటనను పేపర్ లో రాయటంతో, అది చూసిన దళిత సంఘాలు ఆ వార్తను తీవ్రంగా ఖండిస్తూ మనోభావాలు దెబ్బతీసేలా ప్రచురించిన ఈనాడుకు సంబంధించినటువంటి పేపర్లను భీంగల్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తగలబెట్టాయి, ఇందులో భాగంగా మండల అధ్యక్షులు భీమా రవీందర్, సునీల్ తోపాటు మండల నాయకులైనటువంటి బట్టు అనిల్ మేకల శ్రీనివాస్ గట్టు రతన్ అవినాష్ మాట్లాడుతూ, పత్రిక అంటే ప్రజల వారధిగా నిలుస్తూ ప్రజల గొంతుకై ప్రజా సమస్యలు అధికారుల ముందుంచి వాటికి పరిష్కారం చూపే విధంగా ముందుండాలి కానీ ఇలా తప్పుడు రాతలు రాసి ప్రజల్లో విద్వేషాలను రగిలించి రెచ్చగొట్టి వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉండకూడదని, అలాంటి తప్పుడు రాతలు రాసినటువంటి ఈనాడు విలేఖరి పైన పై యజమాన్యం తక్షణమే చర్య తీసుకుని విధుల్లో నుంచి తొలగించాలని కోరారు. లేని పక్షంలో మా యొక్క ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని, ఈనాడు పత్రిక ఆఫీసు ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట చిన్న గంగారాం, చిత్తరి రాజేశ్వర్, గంట ప్రమోద్, చిత్తరి రమేశ్, బరకుంట గంగాదర్, ఎర్రోళ్ల రాము,రాజేశ్వర్, కొండూరి శ్రీనివాస్, శంకర్, రవి, రవీందర్, దాస్, దానియేలు, హరీష్, బి. గంగాధర్, పి. గంగాదర్, వెంకటేష్, రాహుల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## జూట్ బ్యాగ్ ఆవిష్కరణ..



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సిరిసిల్ల జిల్లా శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం వేములవాడ ఆలయ ఈ. ఓ వినోద్ చేతుల మీదుగా నేడు జూట్ బ్యాగ్ ఆవిష్కరణ చేశారు. న్యూ ఏడ్యు కేషనల్ ఉమేన్ వెల్ఫేర్ ఆర్గనైజషన్ 26 తేదిన జరిగే మహా శివరాత్రి వేడుకను పురస్కరించుకొని న్యూ ఏడ్యుకేషనల్ ఉమేన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేములవాడ కి విచ్చేసే భక్తులకు ప్లాస్టిక్, పాలితిన్ కవర్ లు వాడటం వలన పర్యావరణానికి జరిగే నష్టం గురించి తెలియ జేస్తూ వారు తీసుకుపచ్చుకునే పాలితిన్ కవర్ లను సేకరించి వారికి జూట్ బాగ్స్ పంపని చేస్తామని ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు ch. మధు మాధవి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అట్ల శ్రవణ్ కుమార్ మీస మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే



**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రం లో కంగ్టి మండలానికి చెందిన వివిధ గ్రామాల దళితబంధు లబ్ధిదారులు కంగ్టి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ దళిత కుటుంబాలకు 839 లబ్ధిదారులకు మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి శాంక్షన్ చేయించడం జరిగింది. సంక్షన్ చేయించడమే కాకుండా 3లక్షల రూపాయలు గత ముఖ్యమంత్రి ద్వారా కలెక్టర్ అకౌంట్ లో జమచేయించడం జరిగింది. వాటిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రౌండింగ్ చేయించక పోవడం ద్వారా దళిత కుటుంబాలు ధర్నా చేశారు.ఈ ధర్నాకు సంగీభావం తెలిపిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు విశ్వనాథ్, దళిత బంధు లబ్ధిదారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


## రైతుల విన్నపంతో చెరువు నీరు విడుదల




**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామ పరిధిలోని పెద్ద చెరువు ఆయా కట్టు కింద ఉన్న పంటలు ఎండుతున్న సందర్భంగా నీరు విడుదల చేశామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బాబు సాబు అన్నారు. ఆయకట్టు కింద బోర్లలో నీరు తక్కువై రైతులందరికి అభిప్రాయం మేరకు నీటిని విడుదల చేయటం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా పంటలు ఉన్న భూమిలో మాత్రానే నీటిని ఉపయోగించుకోవలని,చెరువు పూర్తి స్థాయిలో నిండకపోవడంతో రబీ సాగుకు నీటిని విడుదల చేయలేదని, ఇప్పుడు ఆయకట్టు రైతులు విన్నపం మేరకు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు కుమ్మరి విట్టల్, హన్మగౌడ్, న్యారోద్దీన్, మనోహర్ పటేల్, మైబ్, మాటికే వీరేషం, పొగాకుల విట్టల్, రెడ్డి విట్టల్, వినయాక్ రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన జియో హాట్‌స్టార్!

- **61 కోట్ల వ్యూస్‌తో ఆల్‌టైమ్ రికార్డు**




**చట్టం స్పోర్ట్స్:** ప్రముఖ ఓటీటీ యాప్ జియోహాట్ స్టార్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి అధికారిక ఓటీటీ బ్రాడ్‌కాస్టర్‌గా వ్యవహరిస్తున్న జియో హాట్‌స్టార్ భారత్‌పాకిస్థాన్ హైఓల్టేజ్ మ్యాచ్ సందర్భంగా అత్యధిక కంకరెంట్ వ్యూస్‌ను నమోదు చేసింది. విరాట్ కోహ్లి సంచలన బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించడంతో జియోహాట్ స్టార్ పంట పండింది. ఈ మ్యాచ్‌లో గరిష్ఠంగా 61 కోట్ల కంకరెంట్ వ్యూస్ నమోదయ్యాయి. క్రికెట్ చరిత్రలోనే ఇది ఆల్‌టైల్ రికార్డ్. కోహ్లి సెంచరీతో ఈ మ్యాచ్‌లో భారత్ విజయలాంఛనం పూర్తి చేసుకోవడం బ్రాడ్‌కాస్టర్‌స్‌కు కలిసొచ్చింది. ఆల్‌టైమ్ రికార్డ్..కంకరెంట్ వ్యూస్ అంటే ఒకే సమయంలో వచ్చే వ్యూస్ సంఖ్య. సింపుల్‌గా చెప్పాలంటే రియల్‌టైమ్ యూజర్ల సంఖ్య. భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌ను ఏకకాలంలో 61 కోట్ల మంది జియో హాట్ స్టార్ యాప్ వేదికగా వీక్షించారు. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ముందుగా బ్యాటింగ్ చేయగా.. హాట్‌స్టార్ వ్యూస్ 10 కోట్లు ఉంది. పాక్ ఇన్నింగ్స్ చివర్లో ఈ సంఖ్య 40 కోట్లకు చేరగా.. భారత్ బ్యాటింగ్ సందర్భంగా 55 కోట్లకు చేరింది. విరాట్ కోహ్లి శతకం సమయంలో 61 కోట్లకు పెరిగింది. ఇది ఓటీటీ యాప్ చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డ్. ఇదే టోర్నీలో భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో గరిష్టంగా 35 కోట్ల వ్యూస్ వచ్చాయి. తాజాగా భారత్‌పాక్ మ్యాచ్ ఆ రికార్‌డ్‌ను తిరగరాసింది.
ఒక్కొక్క రైతు ఖాతాలో రూ.2 వేలు

## పీఎం కిసాన్ 19వ విడత నిధులు విడుదల చేసిన ప్రధాని

- **మొత్తం 9.8 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 22 వేల కోట్లు**



**చట్టం బిహార్:** దేశంలోని అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించేందుకు అమలు చేస్తోన్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 19వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు. బిహార్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ భాగల్‌పుర్‌లో సోమవారం జరిగిన కార్యక్రమం వేదికగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 19వ విడత పెట్టుబడి సాయం విడుదల చేశారు. మొత్తం 9.8 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 22 వేల కోట్లు విడుదల చేశారు. ఒక్కొక్క రైతు ఖాతాలో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి. రైతులకు ప్రతి ఏడాది పంట పెట్టుబడి సాయంగా రూ.6 వేలు అందిస్తున్న సంగతి తెలిసిందే. మొత్తం మూడు విడతల్లో ఒక్కో విడతలో రూ.2 వేల చొప్పున డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది కేంద్రం. ఈ పథకాన్ని 2019, ఫిబ్రవరి 24వ తేదీన ప్రారంభించారు. ఇప్పటి వరకు చూసుకుంటే మొత్తం 11 కోట్ల మంది రైతులకు 18 విడతల్లో రూ. 3.46 లక్షల కోట్లు అందజేశారు. అలాగే ఈ పథకం ప్రారంభించిన రోజునే అంటే ఫిబ్రవరి 24, 2025 రోజునే 19వ విడత కింద రూ. 22 వేల కోట్ల నిధులను ప్రధాని మోదీ విడుదల చేయడం గమనార్హం. ఒక్కొక్క రైతు ఖాతాలోకి రూ.2 వేల డిపాజిట్ కానున్నాయి.

## క్యాన్సర్ మరణాల్లోటాప్ సెకండ్‌లో భారత్!

- **ఫస్ట్ ప్లేస్‌లో చైనా.. ఇండియాలో ప్రతి ఐదుగురిలో ముగ్గురు మృత్యువాత**
- **దీంట్లో మహిళల సంఖ్యే అధికంగా ఉన్నట్లు గుర్తింపు**
- **ద లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్ఏషియా జర్నల్ ఆశ్చర్యకర విషయాలు**



**చట్టం ఢిల్లీ:** క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నవారిపై ద లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్ఏషియా జర్నల్ ఆశ్చర్యకర విషయాలు వెల్లడించింది. క్యాన్సర్ నిర్ధారణ జరిగిన తర్వాత భారత్‌లో ఆ వ్యాధి వల్ల ప్రతి అయిదుగురిలో ముగ్గురు పేషెంట్లు చనిపోతున్నట్లు ఆ జర్నల్ రిపోర్టులో పేర్కొన్నారు. దీంట్లో మహిళల సంఖ్యే అధికంగా ఉన్నట్లు తేలింది. అమెరికాలో క్యాన్సర్ వల్ల నలుగురిలో ఒకరు మరణిస్తున్నారని, చైనాలో ఇద్దరిలో ఒకరు చనిపోతున్నారని రిపోర్టులో వెల్లడైంది. క్యాన్సర్ కేసుల్లో ఇండియా మూడవ స్థానంలో ఉన్నట్లు ఐసీఎంఆర్ స్టడీలో తేలింది. చైనా, అమెరికా తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా నమోదు అవుతున్న క్యాన్సర్ మృతుల్లో ఇండియాలో 10 శాతం కేసులు ఉన్నట్లు పేర్కొన్నది. చైనా తర్వాత భారత్ మరణాల్లో రెండో స్థానంలో ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. రాబోయే రెండు దశాబ్ధాల్లో క్యాన్సర్ వల్ల ఇండియాలో ప్రాణాలు కోల్పోయే వారి సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నట్లు డేటా విశ్లేషణ ద్వారా తెలిసింది. గడిచిన 20 ఏళ్లుగా నిర్వహించిన స్టడీలో.. 36 రకాల క్యాన్సర్ బాధితులను పరీక్షించారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

- **బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ చరణ్ శర్మ గురూజీ**



**చట్టం దుబ్బాక:** మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధమైనట్లు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ చరణ్ శర్మ గురూజీ అన్నారు. మండల మండల పరిధిలోని దొమ్మాట గాజులపల్లి కైలాసపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను నిర్వహించామన్నారు. రేపు ఉదయం బ్రాహ్మణోత్సవములతో స్వామివారికి అభిషేకం నిర్వహించి.. సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు గణపతి పూజా పుణ్యవచనం కార్యక్రమం 8 గంటల నుంచి 9:30 గంటల వరకు శివపార్వతుల కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. 10.30 నుంచి 11.30 వరకు మహా దేవదేవుడికి స్పటిక లింగార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11.45 నుండి మహన్యాస పూర్వక నమక చమక పారాయణం చేస్తూ దేవుడికి చతరుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, కనకయ్య, షబ్బీర్, సలీం, విష్ణు, కిషన్, సందీప్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు



**చట్టం జగదేవపూర్:** రేపు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని తిగుల్, జగదేవపూర్, మునిగడప, చాట్లపల్లి, దౌలా పూర్, పీర్ల పల్లి గ్రామాల్లో శివాలయాలు, మల్లన్న దేవాలయాలు జాతర ఉత్సవాలకు ముస్తాబు అయ్యాయి. తిగుల్ గ్రామంలో పార్వతి పరమేశ్వర ఆలయంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. బుధవారం అమ్మవారి కల్యాణోత్సవం, గురువారం ఎడ్ల బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. అలాగే జగదేవపూర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. మంగళవారం జెండా ఆవిష్కరణ, సాయంత్రం గంగ తెప్ప, బుధవారం స్వామి వారి కల్యాణోత్సవం, ఒగ్గు కథ గురువారం అగ్నిగుండాలు, ఎడ్లబండ్ల ఊరేగింపులు, అన్నదాన కార్యక్రమాలు చేపడతారు. మహాశివరాత్రికి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాలకు రంగులు వేసి జాతర ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజ్‌పై స్టేటస్‌కో



**చట్టం హైదరాబాద్) :** రాష్ట్రంలో కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధించింది. యథాతథ స్థితిని కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించిన జీవో16పై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమవారం కేసును విచారించిన సుప్రీంకోర్టు స్టేటస్ కోను జారీచేసినట్టు అధ్యాపక సంఘాల నేతలు శ్రీనివాస్, సురేశ్ వెల్లడించారు.

# ఆశీర్వదించి గెలిపించండి

- **ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై మండలిలో పోరాడుతా**
- **ప్రతి టీచర్ కు కనీస వేతనం అందేలా కృషి చేస్తా**
- **వారి వెన్నంటే ఉండి సమస్యల పరిష్కారానికి గొంతెత్తుతా**
- **తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే**
- **బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య**




**చట్టంకామారెడ్డి:** ఉపాధ్యాయుల వెన్నంటే ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని కరీంనగర్ నిజామాబాద్‌ఆదిలాబాద్‌మెదక్ బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య అన్నారు. ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. సోమవారం ఆయన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్ తపస్ కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్క కొమురయ్య మాట్లాడుతూ.. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తేనే ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే అది బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో తప్పనిసరిగా ప్రతి ఉపాధ్యాయుడు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు బీజేపీ అభ్యర్థుల గెలుపుతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయని, భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక్క అవకాశం ఇచ్చి, ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రైవేటు స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులు, కాలేజీల్లో పనిచేసే లెక్చరర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. మహిళా ఉద్యోగస్థులకు 180 రోజుల జీతంతో కూడిన ప్రసూతి సెలవుల మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నట్లుగానే తమకు కూడా బీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కనీస వేతనాలు అందేలా చూడాలని ప్రైవేట్ స్కూల్ టీచర్లు, కాలేజీల లెక్చరర్లు ఎంతో కాలంగా కోరుతున్నారని, ప్రభుత్వాలు వారి మొరను ఆలకించడం లేదన్నారు. తనకు ఓటు వేసి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై మండలిలో పోరాటం చేస్తానని మల్క కొమరయ్య హామీ ఇచ్చారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న 60 శాతం మంది టీచర్లు, లెక్చరర్లు.. ఉద్యోగ భద్రత, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలకు నోచుకోకుండా బతుకు బండిని నెట్టుకొస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు టీచర్ల గోడు వినడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రైవేటు కాలేజీలకు సంబంధించిన ఫీజురియింబర్స్ మెంట్ , ట్యూషన్ ఫీజులు చెల్లించడంలో కూడా ప్రభుత్వం జాప్యం చేస్తోందని మండిపడ్డారు.

## ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- **ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి**
- **కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**చట్టంజగిత్యాల:** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన శిక్షణ కార్యక్రమానికి హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్‌లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ఆర్డీవోలు మధు సుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ట్రైనింగ్ నోడల్ అధికారి, సూపరిండెంట్ ఎన్నికల శిక్షకులు, పీఓలు, ఓపీవోలు పాల్గొన్నారు.

## మేడిగడ్డ కేసుపైహైకోర్టులో తీర్పు రిజర్వ్

- **భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కేసీఆర్, హరీశ్ సవాల్ చేస్తూ పిటిషన్**
- **పిటిషన్లపై ముగిసిన వాదనలు**



**చట్టం హైదరాబాద్:** మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరఫు అడ్వకేట్. అయితే, కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా.. పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరఫున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది.అసలేం జరిగింది.. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో కేసీఆర్, హరీష్‌రావులను బాధ్యులను చేస్తూ రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. కేసీఆర్, హరీష్ రావుకు నోటీసులు జారీ చేసింది. అయితే, జిల్లా కోర్టు తన పరిధికి మించి ఉత్తర్వులు జారీ చేసిందంటూ కేసీఆర్, హరీష్‌రావు ఇద్దరూ హైకోర్టు ఆశ్రయించారు. భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. దీనిపై హకోర్టులో విచారణ జరుగుతుండగానే.. ఫిర్యాదుదారుడైన రాజలింగమూర్తి హత్యకు గురయ్యాడు. దీంతో పిటిషనరే చనిపోయాక.. పిటిషన్‌కు విచారణార్హత ఎలా ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇటు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అటు కేసీఆర్, హరీష్ రావు తరఫు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేసింది. మరి హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందా? అని బీఆర్ఎస్ శ్రేణులతో పాటు.. సామాన్యుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

## సీఎస్‌కే అసిస్టెంట్ బౌలింగ్ కోచ్‌గా శ్రీధరన్ రామ్

- **అధికారిక ప్రకటన చేసిన చెన్నై సూపర్ కింగ్స్ మెనెజ్మెంట్**




**చట్టం స్పోర్ట్స్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఆరంభానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ కీలక నియామకం చేపట్టింది. తమిళనాడు మాజీ క్రికెటర్ శ్రీధరన్ శ్రీరామ్‌ను తమ అసిస్టెంట్ బౌలింగ్ కోచ్‌గా నియమించింది. ఇందుకు సంబంధించి సోమవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటిగా సీఎస్‌కేకు పేరుంది. మహేంద్ర సింగ్ ధోని సారథ్యంలో ఏకంగా ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన చెన్నై జట్టుకు.. గతేడాది కొత్త కెప్టెన్ వచ్చాడు. మహారాష్ట్ర ఆటగాడు, టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ ధోని వారసుడిగా పగ్గాలు చేపట్టాడు.గత ఏడాది ఐదో స్థానంలోఅయితే, ఐపీఎల్ 2024లో పద్నాలుగు మ్యాచ్‌లకు గానూ ఏడు గెలిచిన రుతుసేన నెట్ రన్ రేటు తక్కువగా ఉన్న కారణంగా ప్లే ఆఫ్స్ చేరలేకపోయింది. పదిజట్లున్న ఈ క్యాష్ రిచ్ లీగ్‌లో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ క్రమంలో ఐపీఎల్ మెగా వేలం2025కి ముందు జట్టును ప్రక్షాళన చేసిన సీఎస్‌కే యాజమాన్యం సరికొత్త వ్యూహాలతో ఈ సీజన్‌లో ముందుకు రానుంది. ఈ క్రమంలో తమ సహాయక సిబ్బందిలోకి శ్రీధరన్ శ్రీరామ్‌ను కూడా చేర్చుకోవడం గమనార్హం. కాగా సీఎస్‌కే హెడ్‌కోచ్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ ఉండగా.. ఎరిక్ సిమ్మన్స్ బౌలింగ్ కోచ్‌గా సేవలు అందిస్తున్నాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీపై ఉగ్ర కుట్ర!

- **ట్రోఫీకి హాజరవవుతున్న విదేశీయుల కిడ్నాప్‌లకు ప్లాన్స్**
- **టీటీపీ, ఐఎస్ఐఎస్ ఉగ్రవాద గ్రూపుల దృశ్చర్య**
- **భద్రతా దళాలకు అప్రమత్తంగా ఉండాలని పాక్ హెచ్చరికలు**



చట్టం, స్పోర్ట్స్: ప్రస్తుతం పాకిస్థాన్ వేదికగా జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీపై ఉగ్రవాదులు కుట్ర పన్నుతున్నట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీకి హాజరవుతున్న విదేశీయులను కిడ్నాప్ చేయడానికి కుట్ర జరుగుతోందని పాక్ ఇంటెలిజెన్స్ హెచ్చరించినట్లు వార్తలు వస్తున్నాయి. తెహ్రీక్ ఈ తాలిబాన్ పాకిస్తాన్(టీటీపీ), ఐఎస్ఐఎస్(ఐఎస్ఐఎస్), బలూచిస్తాన్ కు చెందిన ఇతర ఉగ్రవాద గ్రూపులు ఈ కుట్రకు పాల్పడినట్లు పాక్ ఇంటెలిజెన్స్ తెలిపినట్లు వార్తలు వెలువడుతున్నాయి. విదేశీ అతిథులే లక్ష్యంగా ఈ కుట్ర పన్నుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ బ్యూరో సోమవారం భద్రతా దళాలకు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిసింది. యాక్టివ్ కోవర్ట్ గ్రూపులు ఈ కుట్రకు తెరతీశాయని.. భద్రతా బలగాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.ఛాంపియన్స్ ట్రోఫీ చూసేందుకు వచ్చే విదేశీయులే లక్ష్యంగా ఉగ్ర సంస్థ కుట్ర చేసినట్లు పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ వర్గాలు తాజాగా పేర్కొన్నాయి. విదేశీయులను కిడ్నాప్ చేసేందుకు ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ ప్రావిన్స్ ప్రయత్నిస్తోందని తెలిపాయి. ఆ ఉగ్రసంస్థ పోర్టులు, విమానాశ్రయాలు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలపై నిఘా వేసిందని వెల్లడించాయి. ప్రత్యేకంగా చైనా, అరబ్ దేశీయులను టార్గెట్‌గా చేసుకుందని పాక్ ఇంటెలిజెన్స్ పేర్కొంది. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. భద్రతా కారణాల దృష్ట్యా భారత్ పాకిస్థాన్ కు వెళ్లేందుకు నిరాకరించింది. ఈ నేపథ్యంలో భారత మ్యాచ్‌లను దుబాయ్ కు మార్చారు. ఆదివారం భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠ పోరులో భారత్ అలవోకగా గెలిచింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఈ మ్యాచ్ లో విజయం సాధించింది.

## ఆర్థిక రంగంలో వేగవంతంగా అభివృద్ధి



**చట్టం భోపాల్:** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. '10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 1520 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను' అని మోదీ మాట్లాడారు.ఐక్యరాజ్యసమితి కీర్తించింది..
భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. ''జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయి'' అని ప్రధాని పేర్కొన్నారు.

## మయన్మార్ నుంచి అమ్మాయిలను తెచ్చి హైదరాబాద్‌లో అమ్మకం..



**చట్టం చార్మినార్, :** హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్‌లో మానవ అక్రమ రవాణా ముఠా గుట్టు రట్టయ్యింది. విదేశాల నుంచి అమ్మాయిలను నగరానికి తీసుకొచ్చి విక్రయాలు జరుపుతున్న ముఠా సభ్యులను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్, చాదర్‌ఘాట్ పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు.చాదర్‌ఘాట్ సమీపంలోని మూసా నగర్ కేంద్రంగా మహిళల అక్రమ రవాణా జరుగుతుందని సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో సోమవారం నాడు చాదర్‌ఘాట్ పోలీసులతో కలిసి ఆకస్మిక దాడులు చేసి ముఠాను పట్టుకున్నారు. బంగ్లాదేశ్‌కు చెందిన ఈ ముఠాలో నలుగురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అధిక సంపాదనకు ఆశపడిన సభ్యులు మహిళలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.ఈ క్రమంలోనే ఉద్యోగాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి మయన్మార్ నుంచి యువతులు, బాలికలను హైదరాబాద్‌కు ఈ ముఠా సభ్యులు తెచ్చినట్లు గుర్తించారు. అలా హైదరాబాద్‌కు తీసుకొచ్చిన తర్వాత వారిని ఒక గదిలో బంధించి.. తాము చెప్పినట్లు వినాలని, లేదంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని భయపెడుతూ అమ్మకాలు చేపట్టేవారని తెలుసుకున్నారు. ఈ ముఠా సభ్యులు ఇప్పటివరకు ఎంతమందిని, ఎక్కడెక్కడ అమ్మకాలు పాల్పడ్డారో విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణ
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




**చట్టం మెదక్ ప్రతినిధి :** శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను నిర్వహించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని, ఎన్నికల రోజు ముందు (ఈ నెల 26న) ఉదయం 09 గంటలకు జిల్లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకొని, తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకొని, ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫార్మ్ లలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమ చేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. అందులు, ఆసక్తులు ఓటర్లకు సంబంధించి.. 18 సంవత్సరాలు నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకోసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్ లను ఫార్మ్ 10 ద్వారా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఫార్మ్ 16, పేపర్ సీల్ అకౌంట్, పీఓ డైరీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ అనేది అత్యంత ప్రాధాన్యమైందని, సీలింగ్ విధానాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వెల్లడించారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకుముందు ఎన్నికలకు ముందు, పోలింగ్ సమయంలో, పోల్ తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫార్మ్ లతో పాటు నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించి, వారిచే సాధన చేయించి, అవగాహన కల్పించారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ తూప్రాన్ ఆర్డీవో జయ చంద్ర రెడ్డి నివృత్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి , నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణి కి 109 ఫిర్యాదులు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు.

సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 109 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు,ఆసరా పెన్షన్లు ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు ) సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై మహా కుంభమేళ యాత్ర విజయవంతం




చట్టం, బైంసా :పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలొ పనిచేసే ఎన్ఎంఆర్ విధులు నిర్వహిస్తూ వీరాజీ బబ్లు అని ఇద్దరు యువకులు గత వారం కిందట బాసర ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్రాజ్ మహా కుంభమేళాలు స్నానాలు ఆచరించి తిరిగి సుఖంగా వచ్చినందుకు వారికి పలువురు అభినందిస్తున్నారు బాసర నుండి శ్రీ శారదా మాత ఆలయం వరకు తీర్థయాత్ర చేపట్టిన ఆలయ ఎన్ ఎమ్ ఆర్ సిబ్బందిమహా కుంభకోమేలకు ద్విచక్ర వాహనం(బైక్)పై వెళ్లి విజయవంతంగా తిరిగి వచ్చిన ఆలయ మాట విదితమేనిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకుల చేత ప్రత్యేక వాహనానికి పూజలు చేసుకొని అమ్మవారి దర్శనానంతరం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ కుంభమేళకు గత సోమవారం రోజు ద్విచక్ర వాహనం(బైక్)పై ఆలయ సిబ్బంది అష్టం.పీరాజీ బాబరోల్ల బబ్లు బయలుదేరి వెళ్లారు.144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళ గంగా, జమున, సరస్వతి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసి అక్కడినుండి వారణాసిలోని కాశి విశ్వేశ్వరుడిని, అయోధ్యలోని బాల రాముడు, మయ్యర్ లోని మధ్యప్రదేశ్ రాష్ట్రం, సాత్నా జిల్లాలోని శారదా మాతను దర్శించుకుని వారం రోజుల తీర్థయాత్రను పూర్తిచేసుకుని విజయవంతంగా తిరిగివచ్చారు. మొత్తం 2521 కిలోమీటర్లు తిరిగి రావడంతో బైంసా పట్టణం వరకు చేరుకున్న వీరికి ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొతగంటి సతీష్ రావు, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పుట్నాల సాయినాథ్, డీ బిడ్డూర్ రమేష్, శంకర్ పటేల్, నారాయణరెడ్డి, నర్సింగ్ రావు, అన్నెల రాజేశ్వర్, మనోహర్ రావు, కార్యకర్తలు వారిని ఘనంగా శాలువతో సన్మానించి అభినందించారు.

## BRS పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులుగా సిద్ధలూరు శ్రీనివాస్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** నన్ను గుర్తించి నాకు బాధ్యత అప్పగించిన పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కి ధన్యవాదాలు అని శీను తెలిపారు. సోమవారం నాడు మీడియాతో శీను మాట్లాడుతూమా సిద్దలూరు గ్రామ BRS పార్టీ సీనియర్ నాయకులు ఎస్ రాఘవేందర్ రెడ్డికి. జి సంతోష్ కుమార్ ల సహకారంతో నాకు దక్కిన ఈ బాధ్యతను బాధ్యతగా భావిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.తెలంగాణ ఉద్యమం నాటి నుండి నేటి వరకు నేను పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని అందుకు నన్ను గుర్తించిన మా గ్రామ పెద్దలకు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కి రుణపడి ఉంటాను అని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ళ అశోక్ ఆధ్వర్యంలో మండలంలో పార్టీని ముందుకు తీసుకుపోవడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## మహాశివరాత్రి జాగారం...

- తెలంగాణ ఉద్యమ నేత జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ధూమ్ ధామ్




**చట్టం, హయత్ నగర్ ;**బుధవారం రోజున మహాశివ రాత్రి జాగారం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో తెలంగాణ ధూంధాం కార్యక్రమం హయత్ నగర్ పాత రోడ్డు ఆన్మగల్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహిస్తున్నామని తెలియజేశాడు. ఈ సందర్భంగా సి హెచ్ అశోక్ కుమార్ బహుజన కళాబృందం వారిచే సాయంత్రం 6:30 నుండి అర్ధ రాత్రి 3 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని విష్ణువర్ధన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు, హయత్ నగర్ పట్టణ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విష్ణువర్ధన్ కోరారు.

## బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



- కెసిఆర్ హయాంలో రోడ్డు మంజూరు అయినట్లు వెల్లడించిన ఎమ్మెల్యే

చట్టం, శివ్వంపేట : ఉమ్మడి మెదక్ జిల్లా అనంతరం చౌరస్తా నుండి శివ్వంపేట మండలం పోతుల బొగుడ గ్రామ చౌరస్తా వరకు గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన బీటీ రోడ్డు పనులు ప్రస్తుతం మొదటి దశ పూర్తికావస్తున్నాయి. సోమవారం నాడు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తన అనుచరులతో కలిసి ఉసిరిక పల్లి వద్ద రోడ్డు పనులను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. గతంలో ఈ బీటీ రోడ్డు శిథిలావస్థకు చేరడంతో శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయాన్ని గత ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లడంతో నూతనంగా ఈ రోడ్డు మంజూరు కావడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ హయంలో తెలంగాణ తొలి సీఎం కే చంద్రశేఖర రావు హయాంలో ఈ రోడ్డు మంజూరు కావడం ఇక్కడి ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తాను కూడా ప్రతిరోజు ఈ రోడ్డు పనులను అధికారులు, కాంట్రాక్టర్ తో సమీక్షలు జరుపుతున్నామని, రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆదేశించారు. ఉసిరిక పల్లి చౌరస్తా నుండి పోతుల బోగూడ చౌరస్తా, అనంతారం చేరుస్తా నుండి చండి గ్రామం వరకు త్వరలో బీటీ రోడ్డు పనులు పూర్తి కాబోతుందన్నారు. ఆమె వెంట తాజా మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, నాయకులు యాదగౌడ్,కల్లూరి వెంకటేష్, కృష్ణారావు, బుద్ధుల బిక్షపతి, శ్రీశైలం యాదవ్, మర్రి మహేందర్ రెడ్డి, కే శ్రీనివాస్ గౌడ్, మామిడి నర్సారెడ్డి, చెన్నా నాయక్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లాలో బాల కార్మికుల కోసం విస్తృతంగా ఆపరేషన్ స్మైల్



- జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :**నిర్మల్ జిల్లాలో ఆపరేషన్ స్మైల్ 11 వ విడుతలో భాగంగా 66 మంది బాల కార్మికులకు విముక్తి లభించింది అని జిల్లా పోలీస్ యంత్రాంగం వెల్లడించారు ఆపరేషన్ స్మైల్ 11వ విడుతలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి . జానకి షర్మిల ఐపిఎస్ జారీ చేశారు.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ XI విడుతలో జిల్లా వ్యాప్తంగా 66 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ XI కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఇందులో 66 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు. ఇందులో 64 మంది మగ పిల్లలు, ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ 66 మందిని వారి తల్లి దండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 30 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ 11 వ లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ గారు అభినందించారు.. అన్ని జిల్లాల కంటే ఎక్కువగా కేసులు పెట్టి బల కార్మికులను విముక్తి చేయటం లో కృషి చేసిన అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేసిన ఆపరేషన్ స్మైల్ 10 బృందంలో పని చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది కి ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రశంసా పత్రాలను ఎస్పి ఇచ్చి వారు నెల రోజుల కృషిని దాని ద్వారా వచ్చిన ఫలితాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, రాజేష్ మీన ఐపిఎస్, నాగలక్ష్మి సీడీపీవో, వాహిద్ సిడబ్ల్యుసి చైర్మన్, రాజా లింగు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మురళీ డిసిపిఒ ఆపరేషన్ స్మైల్ 11 వ విడుతలో బాధ్యతలు నిర్వహించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంఘం ఏర్పాటు కొరకు దరఖాస్తులు ఆహ్వానం



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలం అబ్బాపూర్,అభంగపట్నం గ్రామాలకు సంబంధించిన నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయస్వామి దరఖాస్తులు సమర్పించవలసిందిగా సోమవారం ప్రకటన చేశారు. ఈ అవకాశాన్ని ఇరు గ్రామాలకు చెందిన మత్స్యకారులు మరియు గంగ పుత్రులు సద్వినియోగం చేసుకోవలసిందిగా అధికారులు కోరారు. అబ్బాపూర్ గ్రామంలో ఉన్న ఎర్రగుంట రిజర్వాయర్ నూతనంగా మత్స్యకారుల కోరిక మేరకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రిజిస్ట్రేషన్ చేయడానికి తగు కార్యాచరణ ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. ఎర్రకుంట రిజర్వాయర్ దాదాపు నాలుగు ఐదు చెరువులతో కలిసి ముంపు భూముల వల్ల 2016 సంవత్సరంలో నిర్మించారు. ఎర్రకుంట రిజర్వాయర్ అబ్బాపూర్, అభంగపట్నం గ్రామాల మధ్య విస్తరించి ఉంది. దీని విస్తీర్ణం 423.57 ఎకరాలు ఉంది. ఇందులో ఎక్కువ భాగం మునక 300 ఎకరాల వరకు అబ్బాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉండగా, 90 ఎకరాల వరకు అభంగపట్నం పరిధిలో విస్తరించి ఉంది. ఇరిగేషన్ అధికారులు వచ్చిన సమాచారం మేరకు గ్రామంలో 404 కుటుంబాలు ఉండగా, అభంగపట్నం గ్రామంలో 10 కుటుంబాల వరకు గుండ్ల మరియు గంగపుత్రుల కులానికి చెందిన మత్స్యకారులు ఈ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నారు. దీని నీటి విస్తీర్ణం 1000 ఎకరాల లోపు ఉన్నందున మైనర్ కేటగిరిలోకి వస్తుంది. ఈ నీటి వనరులపై ఆధారపడి బ్రతకడానికి రెండు గ్రామాలలో ఉన్న మత్స్యకారులతో గతంలో ఉన్న సహకార సంఘం రద్దు చేశారు. మత్స్యకారుల విన్నపం మేరకు నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటుకు అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

## నూతన బోరు మోటర్ ను అందజేసిన మహేష్ గుప్తా

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా పరిషత్తు ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా తన సొంత డబ్బులతో మండల పరిధిలోని పాంబండ గ్రామంలోని మల్లన్న గుడి వద్ద సోమవారం నాడు యాదవ సంఘానికి నూతన బోరు మోటర్ ను అందజేయడం జరిగింది. మహేష్ గుప్తా అందజేసిన నూతన బోరు మోటార్ ద్వారా నీటి తవ్వకాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు పబ్బ మహేష్ గుప్తాకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పి కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, నాయకులు తాటి కొండ రాజశేఖర్ గౌడ్, భూమయ్య, శ్రీశైలం యాదవ్, డీలర్ రాజశేఖర్ గౌడ్, చెన్న నాయక్, యాద గౌడ్, మర్రి మహేందర్ రెడ్డి, అక్కమోల్ల మైసయ్య యాదవ్, అక్కమోల్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణం



**చట్టం, నవీపేట్:** నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ రాజా రాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో గ్రామస్తుడైన పుప్పల రమేష్ సహాయ సహకారాలతో మరుగుదొడ్లను నిర్మించారు. సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి మహాశివరాత్రి రోజున జాగారం చేస్తారు. భక్తులకు మౌలిక సదుపాయాలను కల్పించడంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో పుప్పల రమేష్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మూడు లక్షల వ్యయంతో మరుగుదొడ్ల నిర్మాణానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ మరుగు దొడ్ల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన పుప్పల రమేష్ కు గ్రామస్తులు, భక్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పుప్పల రమేష్ కుటుంబ సభ్యులు, తాజా మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్, సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, మాజీ సర్పంచ్ మగ్గరి నర్సింగరావు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు బాగాజీ లక్ష్మణ్, పుప్పల శ్యామ్, రాకేష్, రాములు, రాజు, శేఖర్, గణేష్, భీమారెడ్డి, నడపన్న తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన కలెక్టర్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :**పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులను జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అందజేశారు. సోమవారం నాడు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం హకీంపేట కు సంబంధించిన రైతులకు నష్ట పరిహార చెక్కులను తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నష్టపరిహారం పొందిన రైతులు తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. దుద్యాల మండలం హకీంపేటలో 93.16 ఎకరాల భూమిని బహుళార్థసాధక పారిశ్రామిక పార్కుకు 62 మంది రైతులు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలిపారు. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, టీజీఐఐసి జోనల్ మేనేజర్ ఓవిటి శారద, అసిస్టెంట్ జాయిన్ మేనేజర్ అజీమా సుల్తానా, గ్రంధాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి,దుద్యాల తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిత కోసం బ్యాంకుల చేయూత అందించండి

- జిల్లా కలెక్టర్ అభినవ్ అభిలాష



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :**మహిళా సాధికారితకు బ్యాంకులు చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. సోమవారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి నుంచి ఈ నెల 28 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఉన్నతి కోసం బ్యాంకులు ఎన్నో రకాల సదుపాయాలను కల్పిస్తున్నాయని తెలిపారు. మహిళలకు సంబంధించి ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న అన్ని రకాల పథకాలపై మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సంఘాలకు చేయూతనివ్వడానికి ఎన్నో పథకాలు ఉన్నాయని, మహిళా సాధికారిత సాధించడానికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మహిళలకు పొదుపుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకు సహకారంతో మహిళలు వాణిజ్య, వ్యాపార రంగాల్లో రాణించగలుగుతున్నారని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత పై మహిళలు అందరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 25న మంగళవారం 2కే రన్ నిర్వహించాలని, యువత, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్డీఓ రత్న కళ్యాణి, డిఆర్డీఓ విజయలక్ష్మి, డిఈఓ. పి. రామారావు, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఎంహెచ్ఓ రాజేందర్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిహెచ్ఎస్ఓ రమణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి పట్టభద్రుల ఎమ్మెల్సీ పై విస్తృత ప్రచారం



**చట్టం, కుబీర్ :** ముధోల్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోస్లే నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో కుబీర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ గ్రామంలో అందరూ కలిసి సోనారి మాలెగం సావలి వాయి గ్రమంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ఉద్యోగాలు కల్పించింది ఇప్పటికి నాలుగు సంవత్సరాలు ఇంకా ప్రభుత్వం ఉంటది కాబట్టి ఎమ్మెల్సీ ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ పోర్స్ట్ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మార్షల్ అందరికీ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది కాబట్టి వేరే పార్టీకి ఓటు వేసినచో వేసినచో మన తాలూకా మన జిల్లా అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ యొక్క అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. అందులో బంగంగా కుభిర్ మండలం అధ్యక్షులు బషీర్, సినీ నాయకుడు బంక బాబు, మలేగం సాయి రెడ్డి రాథోడ్, యువ నాయకుడు రాథోడ్ లవకుశ, సోనారి నాగనాథ్, షావలి చెకుల్ కుమార్, సాయినాథ్, వాయి ప్రెసిడెంట్ శ్రీనివాస్ నిగ్వ గ్రామ పట్టభద్రులుపాల్గొన్నారు.

## రైతు వేదికలో ఐకెపి సిబ్బందికి శిక్షణ



**చట్టం, రాజంపేట :** రాజంపేట మండలంలో నీ రైతు వేదికలో వి ఓ ప్రతినిధులకు, వి ఓ ఏ లకు, కమిటీ సభ్యులకు ఆరోగ్యం పోషణ మరియు మానవాభివృద్ధి కార్యక్రమాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ కార్యక్రమం నకు ఏ పి యమ్, సీసీ లు మరియు వి ఓ ఏ లు మరియు వి ఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాసరలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**చట్టం ,బాసర :** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బాసర మండలం కేంద్రంలో ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణ్ రావు పటేల్ ఆదేశానుసారం మండల పట్టభద్రులను కలవడం జరిగింది. బాసర మండలంలో 204 ఓట్ల పట్టభద్రులు ఉన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గ్రామం నుండి గ్రాడ్యుయేట్ అందరిని తీసుకొని వచ్చి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించి పట్టబద్రులు అయినటు వంటి వారందరికీ మనస్పూర్తిగా సీఎం రేవంత్ రెడ్డి 50వేల పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఈసారి కూడా DSC అనుకోండి తదితర ఉద్యోగాలను గ్రాడ్యుయేట్లను ఎన్నికలలో ఏదైతే హామీ ఇస్తున్నామో నరేందర్ రెడ్డిని కచ్చితంగా గెలిపించండి మరియు గ్రాడ్యుయేట్ల సమస్య వారికి తెలుసు వారు ఏదైతే మూడు లక్షల బీమా హామీ ఇచ్చారో ప్రైవేటు విద్యాసంస్థలో పనిచేస్తున్నా గ్రాడ్యుయేట్లకు 3 లక్షల బీమా వర్తింపచేస్థారు. కావున దానికి కూడా ఉపయోగించుకొని నరేందర్ రెడ్డి గెలిపించాలని బాసర మండల బిసి సెల్ అధ్యక్షులు జంగం రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో పట్టబద్రులు తోపాటు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**చట్టం, బోథ్ :**ఆదిలాబాద్ పట్టణంలో ఈరోజు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 286వ జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా బంజారా సాంప్రదాయం ప్రకారం భోగ్ సమర్పించారు. సేవలాల్ జయంతి ఉత్సవాలకు హాజరయిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఉత్సవ సమితి జిల్లా నాయకులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని లంబాడీ తాండాలలో ఇంటింటికి ప్రచారం చేసిన ధర్మ ప్రచారక్ ఆడే ప్రేమ్ సింగ్ మహరాజ్ బంజారా ధర్మ గురువు దేవి భక్త శేఖర్ మహరాజ్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ మరియు ఖానాపూర్ బీఆర్ఎస్ ఇంచార్జి జాన్సన్ నాయక్, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలవత్ కలిసి సన్మానించారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వివిధ తేదీల్లో కాకుండా వచ్చే సంవత్సరం నుంచి కచ్చితంగా ఫిబ్రవరి 15వ తేదీనే సేవాలాల్ జయంతి జరుపుకోవాలని సమాజానికి ఎలాంటి సహాయ సాకారాలు కావాలన్న అందిస్తానని అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున బంజారా భవన్ నిర్మించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు అమర్సింగ్ తిలవత్, జోగు రామన్న మరియు ఆయా పార్టీల నాయకులు, బంజారా సేవ సంఘ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 108 సేవల గురించి అవగాహన



**చట్టం, రాజంపేట :** మండలంలో సోమవారం రోజున రాజంపేట రైతు వేదికలో జరిగిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కామారెడ్డి జిల్లా శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన 108 అంబులెన్సు సేవల గురుంచి IKP మహిళలందరికీ 108 అంబులెన్సు గురుంచి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 108 సిబ్బంది ఈ యంటి రాములు, పైలట్ ప్రశాంత్ పాల్గొనడం జరిగింది. అత్యవసర సేవలు అందించడానికి 24 గంటలు అందుబాటులో ఉంటుందని వివరించారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా



**చట్టం,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ citu ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ లో గత అనేక సంవత్సరాలుగా పనులు చేస్తున్న ఉద్యోగ కార్మికులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్ లో ఉన్న పిఎఫ్ కటింగ్ స్లిప్పులు వెంటనే ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 14 మందికి, 1సంవత్సరం జీతాలు వెంటనే ఇ వ్వాలని, ఒంటిపూట డ్యూటీలు నిర్వహించాలని, ప్రతి నెల రెగ్యులర్ జీతాలు ఇవ్వాలని కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కార్మికుల సమస్యలు అసెంబ్లీలో చర్చించి జీవో విడుదల చేయాలని తదితర సమస్యలపై మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన తెలియజేసి కమిషనర్ కార్యాలయంలో ఇవ్వడం మెమొరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాములు, బుచ్చయ్య, కాశయ్య, రాజు, శ్రీనివాస్, శంకర్, దశరథ్, బాబు, వెంకటయ్య, సంగయ్య, ఏ దశరథ్, బుచ్చయ్య, , వెంకటయ్య, గట్టయ్య, చంద్రయ్య, ఏసుదాస్, రాములు, కమలమ్మ, రత్నం, నర్సింలు, పోశయ్య, ఉద్యోగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కై కుట్రలు : సర్దార్ రవీందర్ సింగ్

- **ఎవరికి ఓటు వేసిన కాంగ్రెస్ పార్టీకి వేసినట్లే - సర్దార్ రవీందర్ సింగ్**
- **పెట్టుబడిదారులకు రాజకీయ్యల్లోకి వచ్చే అవసరం ఏముంది**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** కరీంనగర్ జిల్లాలో జాతీయ జెండా ను ఆవిష్కరణ చేసి స్మార్ట్ సిటీ దిశగా అడుగులు వేసి అనేక అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు చేశామన్నారు .

కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తనపై కుట్రలు భారీగా జరిగాయంటూ మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ పేర్కొన్నారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని హైకోర్టును ఆశ్రయిస్తే విచారణకు ఆదేశించారని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ డబ్బుల కట్టలతో టికెట్ తెచ్చుకున్న వారే అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసిన వేసిన కాంగ్రెస్ ఖాతలోకే పోతుందని , పట్టభద్రులు మోసపోవద్దని హెచ్చరించారు. ఉద్యమకరుడిగా ఎన్నో అరెస్టుల అదరకుండ

**... బెదిరింపులకు బెదరకుండా ..**

ఎప్పుడు పడితే అప్పుడు పోలీసులు వాళ్ళు ఇబ్బందులు పెట్టిన కూడా ఇన్నేళ్లుగా ప్రజాక్షేత్రంలో అండగా నేనున్నని గుర్తుచేశారు.పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా మీ సమస్యలు పట్టించుకున్నారా ? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, మంత్రులు కలిసి ప్రసన్న హరికృష్ణ ని బీఆర్ఎస్ పార్టీలో చేరమని పంపించారని తనకు బీ ఫాం రాకుండా కుట్రలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు.నాలుగు నెలల క్రితమే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసన్న హరికృష్ణ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వదని చెప్పిన వీడియో వైరల్ గా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో ప్రసన్న హరికృష్ణ కి ముందునుంచే సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు విద్య వ్యాపారం , పుస్తకాల వ్యాప్తర స్వలాభం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులు మీకోసం ఏనాడైనా ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు నిరసనలు చేశారా? అంటూ ప్రశ్నించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రజల ఆశీర్వాదంతో నేను పోటీ చేసిన ప్రతి ఎన్నికలలో విజయం సాధించానని గుర్తుచేశారు. నా పై అక్రమంగా కుట్రలు చేస్తున్నారని నామినేషన్ వేసే సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి ... మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం పట్ల ఫిర్యాదు చేస్తే ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై ఇంకా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా మార్పులు చేసి అన్యాయం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు .ఎమ్మెల్సీ ఓటరు వివరాలు బహిర్గతం చేస్తున్నారని పూర్తి ఆధారాలతో బట్టబయలు చేశారని కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటరు వివరాలను బహిర్గతం చేసే vnrmlc.com అనధికార వెబ్ సైట్ పై భారత ఎన్నికల సంఘం కు ఫిర్యాదు చేశానని చెప్పారు.భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 21 ప్రకారం గోప్యతా చట్టాలు మరియు ఎన్నికల డేటా భద్రతను తీవ్రంగా ఉల్లంఘించడాన్ని www.vnrmlc.com అనే వెబ్ సైట్, వారి పేరు మరియు మొబైల్ నంబర్ని ఉపయోగించి గ్రాడ్యుయేట్ ఓటరు వివరాలను వెతకడానికి వినియోగదారులను చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న పూర్తి ఓటరు వివరాలు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి వెబ్సైట్ లో ఏలా పొందుపరచారని ప్రశ్నించారు. ప్రభుత్వం , ఎన్నికల కమిషన్ రాజ్యాంగ నిబంధలను పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓటరు జాబితా ను అధికారులు ఏ విధంగా అనధికార వెబ్సైట్ కు అందించారో వివరించాలని ధ్వజమెత్తారు.ఇది సున్నితమైన ఓటరు వివరాలను బహిర్గతం చేస్తుంది, గుర్తింపు చౌర్యం, ఎన్నికల మోసం మరియు రాజకీయ ప్రయోజనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదానికి దారి తీస్తుందని మండిపడ్డారు.ఈ వెబ్ సైట్ మహిళా ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని వారి వయస్సు, మొబైల్ నంబర్, చిరునామా మరియు వృత్తితో పాటు తప్పుడు వ్యక్తుల చేతిలోకి వస్తే విషాదకరమైన పరిణామాలను కలిగి ఉంటుంది, వెబ్ సైట్ ఇ సి ఐ లేదా సి ఇ ఓ తెలంగాణ నుండి ఎటువంటి అధికారిక ప్రమాణీకరణ లేదా అధికారాన్ని పేర్కొనలేదని అన్నారు. ఇవి గాంధి భవన్ ఎన్నికల లేక భారతీయ ఎన్నికల కమిషన్ నిర్వహించే ఎన్నికల అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ప్రమేయం వల్లే ఓటరు జాబితా వివరాలు లిక్ అయ్యిందని పేర్కొన్నారు.లంచం తీసుకొని వ్యవహిస్తున్న అధికారులు గాంధి భవన్ లో కుర్చీ వేసుకొని కూర్చొని ఎన్నికల జరపండి అంటూ మండిపడ్డారు. ఇలాంటి అక్రమాలు , అన్యాయాలు చేసేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు.ఎన్ని సార్లు కేసులు పెట్టిన ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ఎన్నికల కమిషనర్ అధికారిని వెంటనే మార్చాలని కోరారు. www.vnrmlc.com యొక్క చట్టబద్ధతను పరిశోధించండి మరియు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలని అన్నారు.ఓటర్ల గోప్యతను కాపాడేందుకు మరియు ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై సత్వర విచారణ జరిపించి క్రిమినల్ కేసులు పెట్టాలని కోరుతున్నా ఇంకా స్పందించలేదని అన్నారు. ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఒక ఇంటర్వ్యూ లో స్వయంగా తను సంవత్సరానికి 400కోట్లకు పైగా విద్య ద్వారా సంపదించుకుంటామని తెలిపారు .మరొక్క బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ప్రభుత్వ ప్రిన్సిపాల్ లు, ఉద్యోగులు కలిసి ఒక ప్రైవేట్ ఇన్స్టిట్యూట్ విన్నర్ పబ్లికేషన్స్ ను పెట్టుకొని విద్యను అమ్ముకుంటూ సంవత్సరానికి 80 కోట్లకు పైగా సొమ్ము చేసుకుంటున్నారు. వీళ్లంతా బడి దొంగలు ... పిల్లలకు పాఠాలు చెప్పకుండా ప్రసన్న హరికృష్ణ బడి దొంగగా సొమ్ము చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆరోపించారు. విద్యావంతులనీ చెప్పుకుంటూ పోటీ చేస్తున్నవారు .. విద్యావేత్తలు కాదని.. విద్య వ్యాపారవేత్తలు అని మండిపడ్డారు. నేను విద్యార్థి దశ నుంచే ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని ... మేయర్ గా రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా అనేక పథకాలకు శ్రీకరం చుట్టనని పేర్కొన్నారు. ఒకరూపాయికే అనేక అభివృద్ధి పథకాలకు పెద్దపీట వేశామని అన్నారు. కుటుంబంలో పెద్దదిక్కు మృతి చెందితే దహన సంస్కారాలకు ఆర్థిక ఇబ్బందులు గురికావడం చూసి దేశంలోనే ఎక్కడలేని విధంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియల (అంతిమ యాత్ర )పథకానికి శ్రీకారం చుట్టనని పేర్కొన్నారు. రాత్రి రాత్రి బట్టలు తెల్లబట్టలు రాజకీయాలకు రాలేదని అని నిత్యం నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ కోసమే తన జీవితాన్ని దారపోసానని అన్నారు. ఉద్యోగానికి రాజీనామా చేస్తే ఎన్నికల్లో పోటీ చేసే అవసరం ఏముంది ? ఇన్నేళ్లుగా అభ్యర్థులకు ప్రజాసేవ గుర్తు లేదా అని మండిపడ్డారు. కరోనా సమయంలో ఏ ఒక్క నాయకుడు మీకు సహాయం చేశారా ? ఇప్పుడే మీకు గుర్తుకు వచ్చారా అని అన్నారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే నేతలకు మండలిలో అవకాశం ఇస్తే ప్రశ్నించే గొంతుకనై గళమెత్తి పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతానని భరోసా ఇచ్చారు. 317 జీవో ఉద్యోగులకు శాపంగా మారిందని , వారికి అండగా నిలిచి రద్దు కోసం పోరాడుతానని అన్నారు. ప్రైవేట్ టీచర్లకు శ్రమ దోపిడి కాకుండా పూర్తి 12 నెలల జీతాన్ని అందించేలా పీఎఫ్ పొందుపరిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ ఉద్యోగులకు 5 డిఏలు ఇంకెప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించారు. ప్రతిఒక్క పట్టభద్రులకు కేవలం ఒక రూపాయికే తోనే ఐదు లక్షల ఇన్సూరెన్స్ బీమా పథకాన్ని స్వయంగా అందజేస్తున్న అని హామీ ఇచ్చారు.కేవలం ఎన్నికల పేరుతో పట్టభద్రులను మభ్య పెట్టి మోసం చేస్తారు అని హెచ్చరించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 11 పై తనకు మొదటి ప్రాధాన్యత (1) ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి & న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి కోమటిరెడ్డి, న్యాయవాది పిన్న రాములు, సిద్దిపేట కౌన్సిలర్ మనిదీప్ రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు రాజేశ్వర్ రెడ్డి, విద్యార్థి ఉద్యమకారుడు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :**పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 6571 మంది ప్రథమ సంవత్సరం, 6562 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం 13133 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలలో 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు.సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డి ఈ ఓ పి. రామారావు, డిఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లు, పోస్ట్ మాస్టర్ వెంకటరావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మున్సిపల్ కమిషనర్



**చట్టం, అమరావతి :** ఓ అవినీతి అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనం ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకుంది. మన్యం జిల్లా పాలకొండ నగర పంచాయతీ కమిషనర్‌గా పనిచేస్తున్న సర్వేశ్వరరావు నగర వాసి నుంచి సోమవారం రూ. 20 వేలు లంచం తీసుకుంటుడగా పట్టుకున్నారు. జనన ధ్రువీకరణ పత్రం సరి చేసేందుకు లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. దీంతో ఏసీబీ అధికారులు సోమవారం వ్యూహాత్మకంగా వ్యవహరించి బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. అనంతరం కమిషనర్‌పై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టుకు అప్పగించారు.


## భద్రాచల దేవస్థాన 250కిలోల వడ్లకు పూజలు

- **కోటి జన్మల పుణ్యమే ఈ గోటి తలంబ్రాలు కార్యక్రమం**




**చట్టం, సిద్దిపేట (దుబ్బాక):** భద్రాచలం దేవస్థానం నుండి వచ్చిన 250కిలోల గోటి తలంబ్రాలు వడ్లకు సోమవారం నాడు అద్దాల మందిరం వద్ద సిద్దిపేట జిల్లా గజ్వెల్ శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భక్తులకు అందించడానికి వడ్ల ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ గత సంవత్సరం లక్ష మంది భక్తులు పాల్గొన్నారని, ఈ సంవత్సరం 2లక్షల మంది భక్తులను గోటి తలంబ్రాల్లో పాల్గొంటారని వారందరి గ్రామ గ్రామాన ఒడ్ల ప్యాకెట్లు అందిస్తామని తెలిపారు. భద్రాచలం సీతారాముల కళ్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి రామకోటి సంస్థ 250కిలోల గోటి తలంబ్రాలు అందిస్తామని తెలిపారు. ముచ్చటగా మూడోసారి అందించడం ఆనందంగా ఉందన్నారు.

## శ్రీ నీలకంఠేశ్వర ఆలయంలో భారీ ఏర్పాట్లు



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి:** మహాశివరాత్రి పర్వదినంని పురస్కరించుకొని భక్తుల సౌకర్యం నిజామాబాద్ నగరంలోని శ్రీ నీలకంటేశ్వర ఆలయ దేవస్థాన నిర్వాహకులు వాహనాల పార్కింగ్ వసతి పాలిటెక్నిక్ గ్రౌండ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ఏవో శ్రీరాం రవీందర్ తెలిపారు. అలాగే బ్యారిగేట్లు, టెంట్స్ ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు.

## శ్రీశైలంలో గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్



**చట్టం, శ్రీశైలం :** ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రెండురోజుల పాటు శ్రీశైలంలో పర్యటించనున్నారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరై.. భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారలను దర్శించుకోనున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో నంద్యాల జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం సాయంత్రం గవర్నర్ అబ్దుల్ నజీర్ శ్రీశైలానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా సున్నిపెంట వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి.. స్పెషల్ పార్టీ పోలీసులకు అవసరమైన సూచనలు చేశారు. వారి వెంట ఎస్పీ చంద్రబాబు, శ్రీశైలం సీఐ జీ ప్రసాద్‌రావు ఉన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఇప్పటికే కలెక్టర్ రాజకుమారి పర్యటించి సూచనలు చేశారు. హెలిప్యాడ్ మైదానం చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వాటర్ చల్లించాలని ఆర్అండ్‌బీ, అగ్నిమాపకశాఖ అధికారులను కాన్వాయ్‌లో కండిషన్ ఉన్న వాహనాలను ఏర్పాటు చేయాలని.. భ్రమరాంబ అతిథిగృహంలో ప్రోటోకాల్ ప్రకారం.. గవర్నర్‌కు వసతి, అల్పాహారం, తేనీరు, భోజనం తదితర ఏర్పాట్లను చెప్పారు. హెలిప్యాడ్ సమీపంలో మెడికల్ క్యాంప్, అంబులెన్స్, కార్డియాలజిస్ట్‌తో పాటు నైపుణ్యం ఉన్న డాక్టర్లను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారి, డీసీహెచ్ఎస్, నంద్యాల సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌ని కలెక్టర్ ఆదేశించారు. గవర్నర్ పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని డీపీవోకు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. దేవస్థానంలో సంప్రదాయం మేరకు గవర్నర్‌కు స్వామి అమ్మవార్ల దర్శనాలను కల్పించాలని, ఈ మేరకు ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD, RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com